

# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

నిత్య స్ఫూర్తి ప్రదాత టాగూర్




సంపుటి : 14 | సంచిక : 129 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 09-05-2026 | పేజీలు :12 | వెల :03/-


# ప్రజలకు'విజిబుల్ పోలీసింగ్'

## కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం. కన్విక్షన్ రేటు 70 శాతానికి పెంచాలని ఆదేశం.సదస్సులో పాల్గొన్న శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి. జిల్లాలో శాంతిభద్రతలు, రోడ్డు ప్రమాదాల నివారణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్.'శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. నేరాల కట్టడిలో పోలీసు యం త్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఉక్కుపాదం మోపాలి. నిఘా పెంచాల'ని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు.



# అవసరమైన వారందరికీ ఇళ్లు -ఇళ్లస్థలాలు



అమరావతి బ్యూరో : అవసరమైన వారందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ల సమావేశం చివరిరోజైన శ్రుకవారం ఆయన సంక్షేమ, రెవెన్యూ, గృహ, వేసవి కార్యాచరణ వంటి అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు జరగాలన్నారు. డిసెంబర్ నాటికి మరో 2.38 లక్షల గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యమన్నారు. 3 సెంట్లు గ్రామాల్లో, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందని, లబ్దిదారులు అంగీకరిస్తే ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వండని చెప్పారు.

# మాస్టర్ ప్లానే



రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడ్డగోలు లాభాలు ఆర్జించాలని ఉందా ? కోట్లకు పడగలెత్తేయాలని ఆశపడుతున్నారా. అక్కడ ప్రైవేటు స్థలాలకు టీడీఆర్ బాండ్‌లు.రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అడ్డగోలు లాభాలు ఆర్జించాలని ఉందా కోట్లకు పడగలెత్తేయాలని ఆశపడుతున్నారా, అయితే జిల్లాలోని వాణిజ్య కేంద్రమైన మున్సిపాలిటీకి వెళ్లండి. అక్కడ మాస్టర్ ప్లాన్ రహదారి ఉన్న భూములు కొనుగోలు చేయండి. అంత సొమ్ములు లేకపోతే భూ యజమానితో ఒప్పందం చేసుకోండి. అడ్వాన్స్ సొమ్ములు ఇవ్వండి. ఆ తర్వాత అసలు కథ మొదలెట్టండి. మాస్టర్ ప్లాన్ రహదారిలోకి వెళ్లినంత భూమిని మున్సిపాలిటీకి దఖలు పరచండి.అంతకు నాలుగింతలు విలువైన టీడీఆర్ బాండ్‌లను చేతికొచ్చేస్తాయి.మీరు కొన్న భూమి ధరకంటే అధికంగా సొమ్ము సంపాదించ వచ్చు. వైసీపీ హయాంలో వేసిన మాస్టర్ ప్లాన్ స్కెచ్ అధికారులు ఇప్పుడు అమలు చేస్తున్నారు.

# ప్రగతి సూచికల్లో అద్వితీయం

- రాష్ట్రవ్యాప్తంగా కీలకమైన ప్రగతి సూచికల్లో 97 పాయింట్లను నమో దు చేసి ఏలూరు జిల్లా టాప్2 ర్యాంకు దక్కించు కుంది.
- జిల్లాలో ప్రగతి పరంగా, ప్రధా నంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, సరైన బరువు తూగడం, ప్రీ స్కూల్స్‌లో చిన్నారులు చేరిక తదితర అంశాలకు మార్కులు వేసి ర్యాంకు కేటాయించారు.



# మురిగిపోతున్న కేంద్ర నిధులు



అమరావతి ప్రత్యేక ప్రతినిధి : కేంద్రం నుంచి వచ్చే నిధులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో సమీక్షించారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులు ఎక్కువ శాతం మురిగిపోతున్నట్లు గుర్తించారు. ప్రతియేటా రూ.ఐదు వేలకోట్ల వరకు ఇలా మురిగిపోతున్నట్లు అధికారులు తమ నివేదికలో పేర్కొనడం గమనార్హం. ఇకపై అలా జరగకూడదని, వచ్చిన నిధులను వంద శాతం ఖర్చు చేసేలా చూడాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. తాజా గణాంకాల మేరకు రెండేళ్లలో రూ.10,731 కోట్లు మురిగిపోయాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.5,400 కోట్లు, రూ.5,321 కోట్లు మురిగిపోయాయి.

# కాంగ్రెస్ కు డిఎంకె గుడ్ బై



తమిళనాడు :తమిళనాడు రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. దశాబ్ద కాలంగా కొనసాగుతున్న డిఎంకె కాంగ్రెస్ బంధానికి తెరపడింది. కాంగ్రెస్‌తో పొత్తు ముగిసినట్లు డిఎంకె అధికారికంగా ప్రకటించింది. అంతేకాకుండా, 'ఇండియా' కూటమి నుంచి కూడా తాము వైదొలుగుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లాకు డిఎంకె ఎంపి కనిమొళి తాజాగా లేఖ రాశారు. పొత్తు ముగిసిందని అందువల్ల ఇప్పటి వరకు పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపిలతో కలిసి కూర్చుంటున్న డిఎంకె సభ్యులు ఇకపై వారి పక్కన కూర్చోవడం సముచితం కాదని లేఖలో పేర్కొన్నారు.

# బీఎల్ఏలను నియమించుకోండి



ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ)ను రాజకీయ పార్టీలు తప్పనిసరిగా నియమించుకో వాలని ఆర్డీవో రామ్మోహనరావు కోరారు. భార త ఎన్నికల సరొఘం, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం బొబ్బిలి ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ని యోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాలకు సం బంధించి పార్టీల వారిగా బీఎల్ఏల జాబితా ను రెండు రోజుల్లో సమర్పించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలు ఉంటే సమీపంలో నూతన భవనాల్లోకి మార్పుచేసే చర్యలు తీసుకుంటా మని తెలిపారు. కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలి యజేయాలన్నారు.


# 21 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ



మద్దిలపాలెం:జిల్లాలో ఈనెల 21 నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఎనిమిది జోన్‌లలో 60 కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు.

- పరీక్షల నిర్వహణకు జిల్లాలో 60 కేంద్రాలు
- హాజరుకానున్న 45,554 మంది విద్యార్థులు

# హార్మూజ్‌లో కాల్పులు కలకలం



టెహ్రాన్/ వాషింగ్టన్ :జలసంధిలో నౌకలపై దాడులు. ఇరాన్ పౌర నివాసాలపై అమెరికా దాడి. ఒప్పందానికి రాకుంటే ఇరాన్‌ను వేధిస్తాం : ట్రంప్. పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నప్పటికీ హార్మూజ్ జలసంధి ప్రాంతం దాడులు, ప్రతి దాడులతో అట్టుడికిపోయింది. ఒకవైపు ఒప్పందానికి ఇరుదేశాలు దౌత్య ప్రయత్నాలు కొనసాగిస్తుండగా, మరోవైపు పరస్పరం దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికా దళాలు ఇరాన్‌లోని పౌర నివాసాలపై వైమాని దాడులు చేసిందని ఆ దేశ ప్రభుత్వ మీడియా శుక్రవారం తెలిపింది. ఖేష్మ్ ద్వీపం, బందర్ అబ్బాస్ సమీపంలో పలు పేలుళ్లు చోటుచేసుకున్నాయని కూడా ధ్రువీకరించింది. పశ్చిమ టెహ్రాన్‌లో పెద్దగా పేలుడు శబ్దాలు వినిపించాయని వెల్లడించింది. అమెరికా దాడులకు దిగి కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఇరాన్ విమర్శించింది. ఇరాన్ నుంచి అనూహ్యంగా వచ్చిన దాడులను తాము అడ్డుకున్నామని.. ఆత్మరక్షణ కోసం వాటికి ప్రతిస్పందించామని అమెరికా తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్ ను బెదిరించారు. హార్మూజ్‌లో చోటుచేసుకున్న ఘర్షణలపై ట్రంప్ స్పందిస్తూ. ఇరాన్ త్వరగా ఒప్పందంపై సంతకం చేయాలని రావాలని లేకుంటే భీకర దాడులు తప్పవని హెచ్చరించారు.

# 37 వ వార్డు నందమూరి నగర్ లో రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు





**ఇబ్బంది పడుతున్న వాహనదారులు వార్డు ప్రజలు .**

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు.**

**పరిశీలించిన నందమూరి నగర్ సిపిఐ శాఖ సభ్యులు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ హాజరై మాట్లాడుతూ నందమూరి నగర్ లోని మొదటి నీళ్ల ట్యాంకు ఎదురుగా ఉస్మానియా గని మసీదుకు పోయే రహదారిలో ఒకవైపు డ్రైనేజీ సగం వరకు వేసి నిలుపుదల చేయడం వలన ఆ మురికి నీరు మొత్తం రోడ్డుపైకి ప్రవహించడం జరుగుతుంది. అక్కడ నివసించేవారు దోమలతో ఆ వాసనతో బాధపడుతున్నారు. వాహనదారులు పాదచారులు మసీదుకుపోయేవారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ ప్రాంత సచివాలయ ఉద్యోగి మున్సిపల్ సిబ్బంది ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు మునిసిపల్ అధికారులు వెంటనే ఆ డ్రైనేజీని పూర్తి చేసి కాలువ పై ఉన్న వాటిని తొలగించి పూడిక తీసి శుభ్రం చేయకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆ ప్రాంత వాసులను కలుపుకొని మున్సిపల్ కార్యాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీకి అక్కడివారు అనేక రకాల పన్నులు చెల్లిస్తున్నారు. వారి సమస్యలు పట్టించుకోకపోతే తిరగ బడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ సిపిఐ శాఖా కార్యదర్శి ఎస్ హుస్సేన్నా , నాయకులు సలాం ఖాన్, ఇస్మాయిల్, బాబు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైనే స్తంభాలు –ఆదమరిస్తే అంతే

**విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు. తప్పిన ప్రమాదం**

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది క్షేత్రం నుంచి ఎం సి ఫారం గ్రామానికి వెళ్లే రహదారి మార్గంలో రోడ్డుపై విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. శుక్రవారం తెల్లవారుజామున మహానందిలోని యోగాశ్రమం వద్ద ప్రమాదం తప్పింది. వివాహ వేడుకకు కారులో వస్తున్న ప్రయాణికులు రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ప్రమాదవశాత్తు ఢీకొన్నారు. అదృష్టవశాత్తూ ఎవరికీ గాయాలు కాలేదు.మహానంది క్షేత్రం నుంచి వ్యవసాయ కళాశాల వరకు స్తంభాలు తొలగించకుండానే రోడ్డు వేయడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు మండిపడుతున్నారు. మూడు కిలోమీటర్ల వరకు రోడ్డుపై స్తంభాలను అలాగే వదిలేసి అధికారులు నిర్లక్ష్యంతో రోడ్డు నిర్మాణం చేపట్టారు.ఈ దారి వెంట ప్రయాణించే ప్రయాణికులకు దినదిన గండంగా మారింది.రోడ్డు మధ్యలో స్తంభాలు ఉండడం వలన రాకపోకలు నిర్వహించే వాహనాలకు, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు, ప్రమాదాలు జరిగేందుకు అవకాశాలు ఉన్నాయని, పలువురు ప్రయాణికులు, భక్తులు,గ్రామస్తులు వాపోతున్నారు.దీనిపై ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**మహానంది, పల్లె వెలుగు**



అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మహానంది మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన తిమ్మపోగు .రాజు (18)అనే యువకుడు గ్రామ సమీపంలోని బావిలో మృతి చెంది ఉన్నాడన్నారు. గురువారం రాత్రి ఓ వివాహానికి హాజరై ఇంటికి తిరిగి రాలేదన్నారు. కుటుంబ సభ్యులు, స్థానికులు వెతుకులాడుతుండగా.. ఉదయం గ్రామ సమీపంలోని బావిలో శవమై తేలాడుతూ కనిపించాడన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు సంక్షేమ పథకాలు

**ఇడబ్ల్యుఎస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె సునీత**



**అమరావతి బ్యూరో :**

ఆర్థికంగా బలహీన వర్గాల (ఇడబ్ల్యుఎస్) సంక్షేమ శాఖ ఆధ్వర్యాన కాపు భవనాల అభివృద్ధి, సహజ వ్యవసాయం ప్రోత్సాహం, సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల విస్తరణ, గ్రామీణ ఉపాధి అవకాశాల పెంపు వంటి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె సునీత తెలిపారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆమె మాట్లాడుతూ.. కాపు భవనాల భూ సంబంధిత సమస్యల పరిష్కారం, నెల్లూరులోని అయ్యలూరి వెంకయ్య పంతులు సత్రానికి చెందిన భూముల పరిరక్షణ, బ్రాహ్మణ కార్పొరేషన్, దేవాదాయశాఖ భూముల్లో సహజ వ్యవసాయం ప్రోత్సాహం వంటి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్లాస్టిక్, కాలుష్య నియంత్రణలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అమలు చేస్తున్న ‘బర్తన్ బ్యాంక్’ నమూనాను ఇతర జిల్లాల్లోనూ అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆహార ప్రాసెసింగ్ పథకాల కింద కోల్డ్ చైన్, విలువ ఆధారిత మౌలిక సదుపాయాల కోసం రూ.10 కోట్ల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ లభిస్తోందని తెలిపారు.

# నంద్యాల సబ్ డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై. నాగశేషు నియామకం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లా, నంద్యాల సబ్ డివిజనల్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ప్రముఖ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిరివెళ్ల మండలం గంగవరం గ్రామంనకు చెందిన వై.నాగ శేషు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం 11:30 గంటల సమయం నందు నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ) మరియు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ సి. విశ్వనాథ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వై.నాగశేషు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ డివిజన్ పరిధిలోని పౌర హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఉల్లంఘించకుండా క్రమశిక్షణతో అమలు చేయుటకై అధికారుల సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తున్న వై నాగశేషు కమిటీ సభ్యునిగా ఎంపిక కావడం పట్ల పలు ప్రజాసంఘాలు బీసీ విద్యార్థి సంఘాలు, వివిధ దళిత సంఘాలు మిత్రులు , ఆత్మీయులు మరియు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్జీల పరిష్కారంలో బ్రాండ్ తెచ్చుకోవాలి

**ఇకపై ప్రజా ప్రతినిధులు... అధికారులు ఉమ్మడిగా పీజీఆర్ఎస్.**

**ప్రతీ శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డే.**

**సత్వర ఫైళ్ల క్లియరెన్సుతో సత్వర సేవలు.**

**ప్రజల సమయాన్ని వృధా చేయొద్దు.**

**టెక్నాలజీని వినియోగించండి... మానవీయ కోణంతో వ్యవహరించండి. 7వ రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు.**



**పల్లె వెలుగు అమరావతి.**

అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారంలో ఎలాంటి అలక్ష్యం చూపొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కొందరు కలెక్టర్లు అర్జీలు తీసుకుని కారులోనే పడేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని.. అలా జరగ్గకూడదని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్స్.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, డేటా లేక్, అవేర్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఇ-ఫైళ్ల క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడం మంచి పరిణామం. ఇ-ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలకు సీఎం అభినందనలు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో ఫైళ్లను డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌ను అభినందిస్తున్నా. ఫైళ్ల క్లియరెన్స్‌లో వెనుకబడిన పలువురు కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు వేగం పెంచాలి. గత మూడు నెలలతో పోల్చుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ సమయం 10 రోజుల నుంచి రెండు రోజులకు తగ్గింది. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫైళ్ల క్లియరెన్స్ అతి ముఖ్యమైన అంశం. సీఎస్, సెక్రటరీలు, హెచ్వోడీలు మొదలుకుని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి. మ్యానువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యం. మానవీయ కోణంలో ఆలోచించి పరిపాలన చేపట్టాల్సిన అవసరం ఉంది. 24 గంటల్లోపు ఇ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలి. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పని తీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నాం. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించండి. జిల్లా స్థాయిలో, హెచ్ఓడీలు తప్పనిసరిగా ఇ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలి. ప్రజలకు సేవలందించే విషయంలో వినూత్న ఆలోచనలతో పాటు... మరింత మెరుగైన పాలనకూ కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలి."అని సూచించిన సీఎం చంద్రబాబు. పీజీఆర్ఎస్ కోసం ప్రజా దర్బార్లు “పీజీఆర్ఎస్ కోసం ప్రజాదర్బార్ లాంటి ఓ వేదికను ఏర్పాటు చేయబోతున్నాం. ఫిర్యాదులు స్వీకరించే సమయంలోనే ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పరిష్కరించే ప్రయత్నం చేద్దాం. సింగపూర్ లో ఇదే రకంగా ఫిర్యాదుల పరిష్కారం జరుగుతోంది. మండల స్థాయిలోనూ పీజీఆర్ఎస్ విధానంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటం ద్వారా ప్రజలకు ఉపయోగపడుతుంది. ప్రతి సోమవారం కలెక్టరేట్లో గ్రీవియన్స్ స్వీకరిస్తున్నట్టే... ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గాల్లో గ్రీవియన్స్ స్వీకరించాలి. ప్రతీ శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డేగా నిర్ణయించాం. సమస్యలు పరిష్కారమైతే బ్రాండ్ రావటంతో పాటు ప్రజల్లో విశ్వాసం పెరగటం ముఖ్యం. కాగితాలు తీసుకుని కార్లో వదిలిపెట్టొద్దు... పిటిషన్లకు పరిష్కారం చూపాలి. ప్రతీ నెలా ఒక నియోజకవర్గాన్ని నాలుగు సార్లు సందర్శించాలి. సమస్యల పరిష్కారానికి గుడ్ విల్ మిషన్ గా కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాలి. అన్ని వీడియో కాన్ఫరెన్సులను కూడా ఒకరోజుకు పరిమితం చేద్దాం."అని ముఖ్యమంత్రి అన్నారు. ఆన్ లైన్ సేవలతో అవినీతికి చెక్ “ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలి. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించండి. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్ లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే... పాలన సులభతరం అవుతుంది. వాట్సప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చాం... 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సప్ లో అందుబాటులో ఉన్నాయి. డిసెంబరు నాటికి అన్ని సేవల్ని వాట్సప్ లో అందించేలా చూడాలి. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సప్ వినియోగాన్ని వివరించాలి. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయి. ఆన్ లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుంది. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలి. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలి. తుపాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజిలు పంపించాలి. తుపాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ,వార్డుల ద్వారా కూడా పంపించాలి. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి పెట్టాలి. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టాలి. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలూ లేకుండా చూడాలి."అని సీఎం ఆదేశించారు. ఇక అవేర్, డేటా లేక్ అంశాలపై జరిగిన సమీక్షలో భాగంగా సీఎం కొన్ని కీలక సూచనలు చేశారు. పరిపాలనలో భాగంగా వేర్వేరు వెబ్ సైట్లు, డ్యాష్ బోర్డులు కాకుండా ఒకే ప్లాట్ ఫాంపై ఉండేలా చూడాలని ఐటీ శాఖకు సీఎం సూచించారు. అన్ని శాఖలకు సంబంధించిన కేపీఐలతో ఓ డ్యాష్ బోర్డు తయారు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తెలిపారు. రోజువారీ లక్ష్యాలను ఈ డ్యాష్ బోర్డు నుంచి గుర్తించి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ఉంటుందని మంత్రి లోకేష్ చెప్పారు. 90 రోజుల్లో ఈ డ్యాష్ బోర్డును అందుబాటులోకి తెస్తామని ఐటీ మంత్రి వెల్లడించారు. మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా కళాశాల మైదానం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు -మే 8 :**

బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ కళాశాల మైదానం అపరిశుభ్రంగా తయారైంది. కొందరు ప్రైవేటు వ్యక్తులు ఏకంగా కళాశాలలోకి మురుగునీళ్ళు, వృధా నీళ్లు వదులుతూ ఉండటంతో కళాశాల ప్రాంతం తటాకాన్ని తలపిస్తూ ఉంది. కళాశాల మైదానంలో ఏడేళ్ల క్రితం టేకు మొక్కలను నాటడం జరిగింది. కళాశాలలో నిత్యం వృధా నీళ్లు పారుతున్న కారణంగా టేకు మొక్కలు చాలా మటుకు కుళ్లిపోయి చనిపోయాయి. కళాశాల ప్రాంతంలోకి ఏకంగా పైపు వేసి వృధా నీటిని కళాశాల మైదానంలోకి వదులుతూ ఉన్నారు. గత కొన్ని నెలల కాలం నుండి కళాశాల మైదానంలో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉంది. ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపల్ పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ దృష్టికి తీసుకొని వస్తే ఆయన మరో విధంగా సమాధానం ఇచ్చారు. కళాశాలకు ఈరోజు వచ్చానని, మైదానంలో ఇలాంటి పరిస్థితులు కనపడలేదే అని చెప్పుకొచ్చారు. కళాశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రిన్సిపాల్ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కళాశాలలో వృధా నీరు పారుతున్న విషయంపై చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ విషయంపై నీళ్లు వదులుతున్న వ్యక్తులను హెచ్చరిస్తామని, లేనిపక్షంలో పోలీసులను ఆశ్రయిస్తామని ప్రిన్సిపాల్ వివరించారు.

# రూ.నాలుగు కోట్ల మంచి నీటి పైపు లైనుకు లీకులు

**పర్చూర్ (బాపట్ల) : పల్లె వెలుగు మే 8 :**



వృధాగా పోతున్న మంచినీరు. పైప్లైన్ నిర్మాణం చేపట్టి చాలా కాలం అవ్వడంతో ఇనుప పైపు లకు లీకులు. పట్టించుకోని అధికారులు. మరమ్మతుల కంటే కొత్త ఇనుప పైపులైన్ వేయాలి. రెండు దశాబ్దాల కాలం క్రితం వేసిన ఇనుప పైపులు. కారంచేడు కొమ్ముమూరు కిష్ట కాలవ నుండి పర్చూరు మీదుగా అన్నంబోట్లవారిపాలెం గ్రామ చెరువుల వరకు వేసిన మంచినీటి పైప్ లైన్ పర్చూరు సమీపంలో లీకులు ఏర్పడి తాగునీరు వృధాగా పోతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు గాని, సిబ్బంది గాని గత రెండు రోజుల నుంచి వృధాగా పోతున్న తాగునీరు నిలుపుదల చేసే ప్రయత్నం చేయలేదంటే ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో అర్థమవుతుంది. కారంచేడు నుండి ఉప్పుటూరు నాగులపాలెం, పర్చూరు, తిమ్మరాజుపాలెంమీదుగా అన్నంబోట్ల వారి పాలెం వరకు నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో వేసిన పైప్ లైన్ నిర్మాణం జరిగి రెండు దశాబ్దాల కాలము అవడంతో ఇనుప పైపు లకు లీకులు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు శుక్రవారం తెలిపారు. ఉప్పుటూరు, నాగులపాలెం, పర్చూరు, అన్నంబోట్ల వారి పాలెం,తిమ్మరాజు పాలెం తదితర గ్రామాల ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఈ పైప్లైన్ ద్వారా మంచినీరు చెరువులకు పట్టిస్తున్నారు. ఈనేపథ్యంలో పర్చూరు వాగు బ్రిడ్జిపై నుంచి వెళ్తున్న ఇనుప పైపులైను జాయింట్ల వద్ద లీకులు, కొన్ని చోట్ల రంధ్రాలు ఏర్పడి తాగునీరు వృధాగా పోతుంది. నిర్మాణం జరిగి రెండు దశాబ్దాల కాలము అవడంతో ఇనుప పైపు లకు లీకులు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు శుక్రవారం తెలిపారు. ఉప్పుటూరు, నాగులపాలెం, పర్చూరు,అన్నంబోట్ల వారి పాలెం,తిమ్మరాజుపాలెం తదితర గ్రామాల ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా నిర్మాణం జరిగి రెండు దశాబ్దాల కాలము అవడంతో ఇనుప పైపు లకు లీకులు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు శుక్రవారం తెలిపారు. ఉప్పుటూరు, నాగులపాలెం, పర్చూరు,అన్నంబోట్ల వారి పాలెం,తిమ్మరాజుపాలెం తదితర గ్రామాల ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా నిర్మాణం జరిగి రెండు దశాబ్దాల కాలము అవడంతో ఇనుప పైపు లకు లీకులు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు శుక్రవారం తెలిపారు. ఉప్పుటూరు, నాగులపాలెం, పర్చూరు,అన్నంబోట్ల వారి పాలెం,తిమ్మరాజుపాలెం తదితర గ్రామాల ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా నిర్మాణం జరిగి రెండు దశాబ్దాల కాలము అవడంతో ఇనుప పైపు లకు లీకులు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు శుక్రవారం తెలిపారు. ఉప్పుటూరు, నాగులపాలెం, పర్చూరు, అన్నంబోట్ల వారి పాలెం,తిమ్మరాజు పాలెం తదితర గ్రామాల ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా నిర్మాణం జరిగి రెండు దశాబ్దాల కాలము అవడంతో ఇనుప పైపు లకు లీకులు ఏర్పడుతున్నాయని ఆయా గ్రామ ప్రజలు శుక్రవారం తెలిపారు. ఉప్పుటూరు, నాగులపాలెం, పర్చూరు, అన్నంబోట్ల వారి పాలెం,తిమ్మరాజుపాలెం తదితర గ్రామాల ప్రజలకు ఈ పైప్ లైన్ ద్వారా అదేవిధంగా గుంటూరు రోడ్ లోని అంబేద్కర్ పరివర్తన భవనం సమీపంలో రోడ్డు మార్గంలోని మార్జిన్లో పైప్లైన్ పగిలి నీరంతా వృధాగా పోతున్నది. అదే విధంగా ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోని చప్తా ఫై ఉన్న ఇనుప పైపులైను లీకేజీ ఏర్పడి నీరంతా పోతుంది. ఈ పైపులైన్ ద్వారా అన్నంబోట్లవారిపాలెం చెరువులకు నీరు సరిగ్గా అందడం లేదని ఆయా గ్రామస్తులు పేర్కొంటున్నారు. సంబంధించిన శాఖల అధికారులు పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల బాధ్యతారాహిత్యం సిబ్బంది పర్యవేక్షణ లోపాలతో కోట్లతో ఖర్చు పెట్టిన ప్రాజెక్టు సరిగా పనిచేయక నీరుగారిపోతున్నారు.

# బండి ఆత్మకూరులో డాక్టర్ హేండ్రీ జన్మదినోత్సవం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 8 :**



ఇండియన్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెండ్రీ డ్యూనెంట్ జన్మదినోత్సవాన్ని శుక్రవారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. హెండ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భావన రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు,మీ ఇంటికి మీ డాక్టర్ వైద్య సిబ్బంది, ఏ ఎస్ ఐ అక్బర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించారు. బండి ఆత్మకూరు మండల రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ప్రతినిధులు షరీఫ్, ఎమ్ ఎల్ హెచ్ పి మానిస, తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు ప్రమాదాలలో ముగ్గురు మృతి

*8 మందికి గాయాలు*

**రాజంపేట : పల్లె వెలుగు మే 8 :**



కడప జిల్లా రాజంపేట మండల పరిధిలోని రెండు వేరువేరు ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, ఎనిమిది మంది తీవ్ర గాయాలు పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. రాజంపేట పట్టణంలోని ఉస్మాన్ నగర్ బైపాస్ వద్ద గురువారం అర్ధరాత్రి సమయంలో బస్సు, కారు ఢీకొన్న ఘటనలో కారులో ప్రయాణిస్తున్న తిరుపతి ఆటోనగర్ కు చెందిన పూర్ణచంద్ర రాజు (52) అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. బత్తల బాలాజీ, పూర్ణచంద్ర రాజు, కృష్ణమనేని శశిధర్ లు గురువారం రాత్రి తిరుపతి నుండి కడపకు కారులో వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గాయపడిన వారికి అదే వైద్యశాలలో చికిత్స అందజేసి వారి బంధువులకు సమాచారం అందజేశారు. అలాగే శుక్రవారం తెల్లవారుజామున మండల పరిధిలోని వెంకట రాజంపేట వద్ద కడప నుండి ఓబులవారిపల్లెకు వెళుతున్న సిమెంట్ లారీని తిరుపతి నుండి తాడిపత్రికి వెళుతున్న ఇతియోస్ కారు ఢీకొన్న ఘటనలో ఓబులవారిపల్లె మండలం గాడివారిపల్లె గ్రామానికి చెందిన కోటకొండ సుబ్బమ్మ (56) అక్కడికక్కడే మృతి చెందారు. ఓబులవారిపల్లె మండలం వడ్డె పల్లెకు చెందిన మహాలక్ష్మి, జి.ప్రసాద్, పి.శివయ్య, వెంకటసుబ్బమ్మ, ఎరుకులమ్మ, లారీ డ్రైవర్ ఈశ్వరయ్య లు రాజంపేటలోని వివాహానికి హాజరయ్యేందుకు ఓబులవారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద అదే కారులో ఎక్కగా వారు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే వెంకట రాజంపేట గ్రామస్తులు, హుటాహుటిన కారు వద్దకు చేరుకుని గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. 108 వాహనం కోసం ఫోన్ చేసినా గంటసేపైనప్పటికీ వాహనం రాకపోవడంపై గ్రామస్తులతోపాటు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు పూల భాస్కర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బస్సు ఢీకొని మహిళ మృతి విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ లో వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈమె విజయనగరం మండలం రాకోడు గ్రామానికి చెందిన బోధంకి నారాయణమ్మ 76సంవత్సరాలు, మనవడు సురేష్ ఇచ్చిన పిర్యాదు పై రవి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్టౌన్ సిఐ చౌదరి తెలిపారు.

# ఈ నెల 15 న పారా రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు

**విజయనగరం టౌన్ :**



పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 న కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్విమ్మింగ్ పూల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8 వ జూనియర్, సబ్ జూనియర్ పారా స్విమ్మింగ్ పోటీలు జరుగనున్నాయని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.దయానంద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఁ. ఈ పోటీలకు 2009 నుండి 2014 లోపు జన్మించినవారు మాత్రమే అర్హులని అన్నారు. ఈ పోటీల్లో స్త్రీ, పురుష విభాగాలకు సంబంధించి 50, 100, 200 మీటర్లు ఫ్రీ స్టైల్, 50, 100 మీటర్లు బ్యాక్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బ్రెస్ట్ స్ట్రోక్, 50, 100 మీటర్లు బటర్ ఫ్లై, 200 మీటర్లు ఇండివిడ్యువల్ మెడ్లీ, మిక్స్ 4ఐ100 మీటర్లు ఫ్రీ స్టైల్ రిలే, మిక్స్ 4ఐ50 మీటర్లు మిడ్లీ రిలే పోటీలుంటాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి అర్హత, ఆసక్తి ఉన్న పారా స్విమ్మింగ్ క్రీడాకారులు వెంటనే పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇతర వివరాలు కోసం 9849377577 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# వివాహానికి పదివేలు సాయం

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మంటి బాలచంద్రుడు కుమార్తె వివాహానికి తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాల వివాహాలకు తమ చేతనైన సహాయం చేయడంలో ఎంతో సంతోషం వుందని తెలియజేసారు. ఎవరికి ఆపద వచ్చిన తన వంతు సహాయంగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు.

# 12 నుండి ఏపీ ఈఏపీ సెట్ 2026 పరీక్షలు

*నిమిషం ఆలస్యమైన పరీక్షకు గైర్హాజరే*

*జూన్ 1న ఫలితాలు*

*ఏపిఈఏపీ సెట్ చైర్మన్ ప్రసాద్ వెల్లడి*

**కాకినాడ : పల్లె వెలుగు మే 8 :**



ఏపీ ఈ ఏపీ సెట్ 2026 పరీక్షలు ఈనెల 12, 13, 14, 15, 18 తేదీలలో ఇంజనీరింగ్ పరీక్షలు, 19, 20 తేదీలలో అగ్రికల్చర్ ఫార్మసీ స్ట్రీమ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఏపీ ఈ ఏపీ 2026 చైర్మన్, జేఎన్టీయూకే విసి ప్రొఫెసర్ సిఎస్ఆర్ కె ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్షలకు ఇంజనీరింగ్ విభాగానికి రెండు లక్షల 75 వేల 784, అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 78,435 మందితో పాటు మొత్తం మూడు లక్షల 55 వేల 11మంది పైగా నమోదైనట్లు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జేఎన్టీయూలోని విసి చాంబర్లో విలేకరులతో సమావేశం నిర్వహించి ఏపీఈ ఏపీ సెట్ 2026 విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు ఈ పరీక్షలను రాష్ట్రంలో 142 కేంద్రాల ద్వారా నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు పరీక్ష సమయానికి రెండు గంటల ముందే చేరుకోవాలని ఒక్క నిమిషం దాటిన లోనికి పరీక్ష రాసేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 23వ తేదీన కీ విడుదల చేస్తామని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించి నిపుణులతో చర్చించి దానికి సమాధానం అందిస్తామని చెప్పారు. వీలైనంతవరకు జూన్ ఒకటవ తేదీన పరీక్షా ఫలితాలను వెల్లడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు విసి ప్రసాద్ చెప్పారు. ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్ మోహన్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీ నుంచి విద్యార్థులకు అవసరమైన హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునే అవకాశం ప్రభుత్వం వెబ్సైట్ల ద్వారా కలిపించిందన్నారు. పరీక్ష రాసే సెంటర్లో సీసీటీవీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో ఓఎస్డి డి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పరీక్ష పూర్తి ఆన్లైన్లోనే నిర్వహిస్తున్నామని అందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

# రైతుల ఆవేదన కనపడలేదా -మాజీ మంత్రి జోగి రమేష్


**మైలవరం :**



రైతుల ఆవేదన ఈ కూటమి ప్రభుత్వానికి కనబడలేదా అంటూ మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త జోగి రమేష్ ప్రశ్నించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు అకాల వర్షాలకు రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని, మొక్కజొన్న, ధాన్యం రాశులను గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత కన్నీరు మంచిది కాదని చంద్రబాబు నాయుడు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రైతన్నకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మాటలు ఏమో కోటలు దాడుతున్నాయని రైతులను మాత్రం పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు. సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 20 రోజులుగా మైలవరం మార్కెట్ యార్డ్ లో దిక్కుతోచని స్థితిలో మొక్కజొన్న, వరి రైతులు పంటను కొనే నాథు డు లేకపోవడంతో పడి కాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గాన్ని కెపి పీకే కలిసి దోచేస్తున్నారని విమర్శించారు. రైతుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మాటలు ఏమో కోటలు దాడుతున్నాయని రైతులను మాత్రం పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు. సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 20 రోజులుగా మైలవరం మార్కెట్ యార్డ్ లో దిక్కుతోచని స్థితిలో మొక్కజొన్న, వరి రైతులు పంటను కొనే నాథు డు లేకపోవడంతో పడి కాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గాన్ని కెపి పీకే కలిసి దోచేస్తున్నారనికాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మాటలు ఏమో కోటలు దాడుతున్నాయని రైతులను మాత్రం పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు. సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 20 రోజులుగా మైలవరం మార్కెట్ యార్డ్ లో దిక్కుతోచని స్థితిలో మొక్కజొన్న, వరి రైతులు పంటను కొనే నాథు డు లేకపోవడంతో పడి కాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గాన్ని కెపి పీకే కలిసి దోచేస్తున్నారని ఎమ్మెల్యేకు పట్టించుకుని తీరిక లేదని ఎద్దేవా చేశారు.

# అటు మేడే -ఇటు మార్క్స్ బర్త్‌డే

మొన్నటి మే4 ఎన్నికల ఫలితాలకు ముందు వెనకా ఒక విశేషం వుంది. మేడే వేడుకలతో మొదలుపెట్టి వారోత్సవాలు ఒకవైపు. మే5 కారల్‌మార్క్స్ జయంతి మరోవైపు. వీటి మధ్యలో వచ్చిన ఎన్నికల ఫలితాలతో ముందే సిద్ధం చేసుకున్న కమ్యూనిస్టులు ఖతం పాట రికార్డు వేసింది బడా మీడియా. గెలుపులు, ఓటములు, గుణపాఠాలు, సమీక్షలు ఎప్పుడూ వుంటాయి, వుండాలి కూడా. కానీ ఖతం కథలేంటి? 1880ల నాడు ఎర్రజండా ఎగిరినప్పుడు ఏ ప్రభుత్వాలున్నాయి? అసలు ఎన్ని చోట్ల కమ్యూనిస్టు పార్టీలున్నాయి? ఈ సోకాల్డ్ జాతీయ, ప్రాంతీయ పార్టీలలో ఏవైనా వున్నాయా? దోపిడీ పీడన, పోరాటం మాత్రమే వున్నాయి. అవి ఇప్పుడు ఇంకా కొనసాగుతున్నాయి. వాటిపై ఆ పోరాట వారసత్వం కూడా కొనసాగుతున్నది. అంతేగాని ముగిసిపోలేదు, పోదు కూడా. ”పీడితులు, తాడితులు, కార్మికులు, కర్షకులు నీ నీడలో నేడు నిలిచి వున్నారేడనిన్ను నమ్ముకు వారు బతుకుతున్నారే..నీకు సాటెవ్వరే సమతా పతాక” అని ఒక కవి రాసినట్టు ఆ ప్రాథమిక సత్యం మారుతుందా? దేశమంతా అయిదు రాష్ట్రాల ఎన్నికల పలితాల హడావుడిలో వుంటే సుప్రీంకోర్టు తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక సంచలన వ్యాఖ్య చేసింది. దాని ప్రభావం కూడా తీవ్రంగా వుండే సూచనలు కనిపిస్తున్నాయి. రాజకీయంగా వివాదాస్పదమైన మార్గదర్శి చిట్ ఫండ్స్ కేసులో అధినేత సిహెచ్ రామోజీరావు మరణించినంత మాత్రాన నమోదైన కేసుల స్వభావం మారదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. బ్యాంకింగు చట్టం కింద హిందూ అవిభక్త కుటుంబం (హెచ్.యు.ఎఫ్) డిపాజిట్లు సేకరించకూడదన్నది నిబంధన. ఈ కోణంలోనే గతంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అభ్యంతరాలు లేవనెత్తడం, ఆ వివాదం అనేక మలుపులు తిరగడం చూశాం. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో వుండగా మరోసారి సిఐడి ద్వారా తీసుకున్న చర్యలు విమర్శలకు కారణమైనాయి. అయితే తర్వాత రామోజీ కన్నుమూశారు. ఆయన మరణానంతరం కేసు మూసేయాలని హైకోర్టులో అభ్యర్థించగా కోర్టు ఆమోదించింది. దాన్ని ఉండవల్లి ఇప్పడు సవాలు చేశారు. ఆయన లేకపోయినా సంస్థ ఆస్తిపాస్తులు, ఆర్థిక కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతున్నాయి గనక అప్పటి పరిణామాలకు బాధ్యత వహించవలసిందేనని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మరి ఆయన లేరు గనక సంస్థ ఆస్తులు జప్తు చేస్తే ఒప్పుకుంటారా అని ప్రశ్నించింది. పూర్తి వివరాలు దాఖలు చేయాలని ఆదేశించింది. దీనిపై సంస్థ, సర్కారు ఏం చెబుతాయో చూడాలి. ఒక్కో పరిణామం కొన్ని పాత విషయాలను పైకి తీసుకొస్తుంటుంది. మొన్నటి శాసనసభ ఎన్నికల ఫలితాల తర్వాత ఘట్టం అలాగే అనేక పాఠాలు పైకి తీసుకొచ్చింది. బెంగాల్‌లో 'సర్' పేరుతో అక్రమ ఓట్ల తొలగింపు ప్రభావం వంటివి వాటిలో ముఖ్యమైనవి. వాటన్నిటిపై లోతైన అంశాలు ఇప్పుడిప్పుడే బయిటకు వస్తున్నాయి. అయితే అరాచక అవినీతి పాలన ఫలితంగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ప్రజా వ్యతిరేకత భారీగానే తాండవించిందన్నది కూడా నిజం. ఈ తీర్పు సరైంది కాదు గనక తాను రాజీనామా చేయబోనని మమత భీష్మిస్తున్నారు. మమతా బెనర్జీకి బాగా ఆలవాటైన హైడ్రామాకు తప్ప దీనివల్ల నిజంగా రాజ్యాంగ పరంగా ఫరక్ పడేది వుండదు. ఎందుకంటే ఒక శాసనసభ అయిదేళ్ల కాలపరిత ముగియగానే ఆ ప్రాతిపదికన ఎన్నికైన ప్రభుత్వం కాలం చెల్లిపోతుంది. ఏ ముఖ్యమంత్రినైనా అయిదేళ్ల కాల పరిమితికి మించి కొనసాగించే అవకాశం గవర్నర్‌కి లేదు. నిజానికి గతంలో ముగ్గురు ముఖ్యమంత్రులను మంచి మెజార్టీ మద్దతు వున్నా అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా బర్తరఫ్ చేసింది. తొలి కాంగ్రెసేతర కమ్యూనిస్టు ముఖ్యమంత్రి ఇఎంఎస్ నంబూద్రిపాద్ సర్కార్ ఉనికిని సహించలేక కృత్రిమమైన శాంతిభద్రతల సమస్య సృష్టించి 1959లో బర్తరఫ్ చేశారు. 1984లో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు సమయంలో రాజీనామాకు నిరాకరించిన ఎన్టీఆర్‌ను కూడా అప్పటి గవర్నర్ రామ్‌లాల్ బర్తరఫ్ చేశారు. సిక్కింలో మొత్తం స్థానాలు వరసుగా గెలుస్తూ వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి నార్ బహదూర్ భండారీని, కాశ్మీర్ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాను కూడా నిరంకుశంగా తొలగించారు. సర్కారియా కమిషన్ దీన్ని నిరోధించడానికి కొన్ని సూచనలు చేసినప్పటికీ అయిదేళ్ల పదవీ కాలం ముగిసిన వారిని ఇంకా కొనసాగించే నిబంధనలేమీ లేవు. మళ్లీ వారే గెలిచినా వున్న సర్కారును తొలగించవలసిందే.(హీరోచిత పొలిటికల్ పోకడలు తమిళనాడులో టివికె విజరు వంద స్థానాల పైన సాధించి ప్రథమ శక్తిగా రావడంతో హీరోచిత రాజకీయాల పైకి మరోసారి చర్చ మళ్లింది. ఎంజిఆర్, ఎన్టీఆర్, జయలలిత, చిరంజీవి, పవన్ కల్యాణ్ అంటూ నెమరు వేత మొదలైంది. ఎంజిఆర్ మూడు దశాబ్దాల పాటు డిఎంకెలో వుంటూ సేవా సినీ కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైనారు. అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధితో విభేదాల కారణంగానే స్వంత పార్టీ స్థాపించి అధికారంలోకి రాగలిగారు. ఇక ఎన్టీఆర్! అఖిలపక్ష ఉద్యమం, విజయవాడ విశాఖపట్టణం కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఓటమి వంటి పరిణామాలతో కాంగ్రెస్ పట్ల వ్యతిరేక వాతావరణం తారాస్థాయిన వున్నప్పుడే తెలుగుదేశం స్థాపించారు. ఆయనకు సినిమా ఆకర్షణ తోడైందిగాని ఆ ఎన్నికల్లో పక్కనున్న కర్ణాటకలో రామకృష్ణ హెగ్డే నాయకత్వంలో జనతా పార్టీ కూడా విజయం సాధించింది. ఎన్టీఆర్ విజయాలు సాధించడంతో పాటు ఓటములూ ఎదురుదెబ్బలు కూడా చాలా చూశారు. ఇక జయలలిత ఎంజిఆర్ ప్రోత్సాహంతో ఎదిగారు. ఆయన మరణానంతరం అన్నా డిఎంకెలోనూ, కుటుంబంలోనూ కొన్ని వ్యతిరేకతలు వచ్చినా నిలదొక్కుకుని ఆధిపత్యం నిలుపుకోగలిగారు. అవినీతి ఆరోపణల నుంచి బిజెపితో స్నేహం, వ్యతిరేకత మళ్లీ చెలిమి రకరకాల విన్యాసాలు చేసి మరణంలోనూ మిస్టరీగా మిగిలారు. కొణిదెల చిరంజీవి కొంత ప్రభావం చూపినా కాంగ్రెస్‌లో విలీనానికే మొగ్గ చూపారు. పవన్ కల్యాణ్ స్పష్టమైన భావజాలానికి కట్టుబడకుండా రకరకాల రాజకీయ పిల్లిమొగ్గలు వేసి ఇప్పుడు బిజెపి-టిడిపి కూటమిలో భాగంగా ఉపముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. వీరందరి విషయంలోనూ విధానపరంగా వారి చర్యలు తప్ప కేవలం వ్యక్తిగత ఆకర్షణ మాత్రమే సరిపోలేదని ఒప్పుకోవలసి వుంటుంది. ఇప్పుడు విజరు ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలి మరి.



# ఘనంగా“గ్రాండ్ ఫినాలే ఏఐ డ్రివెన్ సొల్యూషన్స్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్” కార్యక్రమం






**నంద్యాల రూరల్. -మే 08 (పల్లె వెలుగు ) :**

నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్) ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ కార్యక్రమానికి ముగింపుగా “గ్రాండ్ ఫినాలే ఏఐ డ్రివెన్ సొల్యూషన్స్ ఫర్ ఎ సస్టైనబుల్ ఫ్యూచర్” అనే అంశంపై ఒకరోజు ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు.వర్క్షాప్ను విజయవంతంగా పూర్తి చేసి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారికి బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల బేసిక్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో, బ్రెయిన్-ఓ-విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మరియు ఎస్ఆర్ఈసీ ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం సస్టైనబులే డెవలప్మెంట్ గోల్స్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొనినిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఆధారిత సుస్థిర పరిష్కారాలపై నిర్వహిస్తున్న ఈ వర్క్షాప్ కార్యక్రమం విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ కార్యక్రమంలో మినీ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారికి ప్రశంసాపత్రాలు మరియు బహుమతులు అందజేశారు.భవిష్యత్లో సాంకేతికత మరియు సుస్థిర అభివృద్ధి పరస్పర అనుసంధానమై ఉన్నాయని పేర్కొంటూ, విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సమాజ సమస్యలకు పరిష్కారాలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పరిశోధనా దృక్పథం మరియు ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు.రిసోర్స్ పర్సన్ వై. ప్రణీత్ బాబు మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ఆధారిత సుస్థిర పరిష్కారాలు సమాజ అభివృద్ధికి మరియు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కీలకమని తెలిపారు. ఏఐ సాంకేతికత ద్వారా వివిధ రంగాల్లో వినూత్న, సమర్థవంతమైన మరియు సుస్థిర పరిష్కారాలను అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో సమాజ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార సామర్థ్యం మరియు బృంద సహకార నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. భవిష్యత్లో సాంకేతిక ఆధారిత అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. హెచ్ఓడి డా. బి. శేషయ్య మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ఆధారిత సుస్థిర పరిష్కారాలపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం మరియు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడంతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సమాజ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతులెత్తేస్తున్న ప్రయివేటు ఆసుపత్రులు

***ప్రభుత్వ ఆరోగ్య పథకాలకు విముఖత***

***సకాలంలో బకాయిలు చెల్లించడం లేదంటూ మెలిక.***

**బెంగళూరు : మే 08 (పల్లె వెలుగు ) :**

దేశంలోని సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కొండంత అండగా నిలిచే ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఇప్పుడు సంధిగ్ధంలో పడ్డాయి. ఒకప్పుడు తమ సామాజిక బాధ్యతగా, ఆదాయ వనరుగా భావించిన ప్రభుత్వ పథకాలను కొనసాగించేందుకు దేశంలోని దిగ్గజ ప్రయివేటు ఆసుపత్రులు ఇప్పుడు ఆసక్తి చూపడం లేదు. లాభదాయకత తగ్గడం, ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల్లో విపరీతమైన జాప్యం వంటి కారణాలతో మ్యాక్స్ హెల్త్‌కేర్, నారాయణ హెల్త్, ఫోర్టిస్ వంటి సంస్థలు ఈ పథకాల నుండి నెమ్మదిగా వెనక్కి తగ్గుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని అపోలో, యశోధ, కిమ్స్ లాంటి పెద్ద ప్రయివేటు హాస్పిటళ్లు ఈ సేవలను ఎప్పుడో నిలిపివేశాయి. ఈ పరిణామం వ్యాపార కోణంలో ఆసుపత్రులకు లాభదాయకంగా ఉండవచ్చు కానీ.. క్షేత్రస్థాయిలో పేద రోగుల పాలిట తీరని నష్టంగా మారుతోంది. ప్రయివేటు ఆసుపత్రులు ఈ సేవల నుంచి వెనక్కి తగ్గడం ద్వారా సామాన్య ప్రజలు ప్రాణాపాయ స్థితిలో కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పెద్ద ఆసుపత్రులు చేర్చుకోవడానికి నిరాకరించడం వల్ల రోగులు ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి తిరగాల్సి వస్తోంది. ఇది అత్యవసర సమయాల్లో చికిత్స అందక ప్రాణాపాయానికి దారితీస్తోందని రిపోర్టులు వస్తున్నాయి. మరోవైపు రోగులను చేర్చుకున్నా కూడా ప్రభుత్వ పథకం ఉన్నప్పటికీ, మందుల ధరలు లేదా ఇతర సర్వీస్ ఛార్జీల పేరుతో రోగుల నుండి అదనపు వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులు పథకాల నుండి వైదొలిగితే సామాన్యులు సరైన సౌకర్యాలు లేని చిన్న ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తుంది. తద్వారా వారికి నాణ్యమైన వైద్యం శాశ్వతంగా దూరమయ్యే ప్రమాదం ఉంది. ఆసుపత్రుల ఆర్థిక ఇబ్బందులు కూడా ఈ అసంతృప్తి జ్వాలలకు కారణమవుతున్నాయి. ప్రాక్సిస్ గ్లోబల్ అలయన్స్ నివేదిక ప్రకారం.. 2027 నాటికి ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. విశాఖపట్నం వంటి నగరాల్లో రాష్ట్ర ఆరోగ్య పథకాల విషయంలో జరిగిన సమ్మెలు ఇప్పటికే వేలాది మంది రోగులకు చికిత్సను దూరం చేశాయి. కొన్ని ఆసుపత్రులైతే ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకోవాల్సిన దుస్థితికి చేరుకున్నాయని తెలుస్తోంది. కీమోథెరపీ వంటి మందులను కొనుగోలు ధర కంటే తక్కువకు అందించాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తుండటంతో.. ఆరోగ్య భరోసా కల్పించాల్సిన పథకాలు ఇప్పుడు వివాదాలకు వేదికగా మారాయి. అప్పుల పాలే..! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఈ ధరల వ్యత్యాసాన్ని, బకాయిల జాప్యాన్ని పరిష్కరించకపోతే ఆర్థిక స్తోమత లేని రోగుల ప్రాణాలకు గ్యారెంటీ లేని పరిస్థితి ఏర్పాడవచ్చని సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కేవలం పథకాలను ప్రకటించి చేతులు దులుపుకోకుండా.. ఆసుపత్రులకు చెల్లించే ధరలను కాలానుగుణంగా సవరించడం.. అదనపు వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులు పథకాల నుండి వైదొలిగితే సామాన్యులు ఆధారపడాల్సి వస్తుంది. కూడా ఈ అసంతృప్తి జ్వాలలకు కారణమవుతున్నాయి. ప్రాక్సిస్ గ్లోబల్ అలయన్స్ నివేదిక ప్రకారం.. 2027 నాటికి ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గే



అవకాశం ఉంది. విశాఖపట్నం వంటి నగరాల్లో రాష్ట్ర ఆరోగ్య పథకాల విషయంలో జరిగిన సమ్మెలు ఇప్పటికే వేలాది మంది రోగులకు చికిత్సను దూరం చేశాయి. కొన్ని ఆసుపత్రులైతే ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకోవాల్సిన దుస్థితికి చేరుకున్నాయని తెలుస్తోంది. కీమోథెరపీ వంటి మందులను కొనుగోలు ధర కంటే తక్కువకు అందించాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తుండటంతో.. ఆరోగ్య భరోసా కల్పించాల్సిన పథకాలు ఇప్పుడు వివాదాలకు వేదికగా మారాయి. అప్పుల పాలే..! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఈ ధరల వ్యత్యాసాన్ని, బకాయిల జాప్యాన్ని పరిష్కరించకపోతే ఆర్థిక స్తోమత లేని రోగుల అదనపు వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులు పథకాల నుండి వైదొలిగితే సామాన్యులు సరైన సౌకర్యాలు లేని చిన్న ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తుంది. తద్వారా వారికి నాణ్యమైన వైద్యం శాశ్వతంగా దూరమయ్యే ప్రమాదం ఉంది. ఆసుపత్రుల ఆర్థిక ఇబ్బందులు కూడా ఈ అసంతృప్తి జ్వాలలకు కారణమవుతున్నాయి. ప్రాక్సిస్ గ్లోబల్ అలయన్స్ నివేదిక ప్రకారం.. 2027 నాటికి ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. విశాఖపట్నం వంటి నగరాల్లో రాష్ట్ర ఆరోగ్య పథకాల విషయంలో జరిగిన సమ్మెలు ఇప్పటికే వేలాది మంది రోగులకు చికిత్సను దూరం చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఈ ధరల వ్యత్యాసాన్ని, బకాయిల జాప్యాన్ని పరిష్కరించకపోతే ఆర్థిక స్తోమత లేని రోగుల అదనపు వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని ఆసుపత్రులైతే ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను తాకట్టు పెట్టి మరీ అప్పులు తీసుకోవాల్సిన దుస్థితికి చేరుకున్నాయని తెలుస్తోంది. కీమోథెరపీ వంటి మందులను కొనుగోలు ధర కంటే తక్కువకు అందించాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తుండటంతో.. ఆరోగ్య భరోసా కల్పించాల్సిన పథకాలు ఇప్పుడు వివాదాలకు వేదికగా మారాయి. అప్పుల పాలే..! కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఈ ధరల వ్యత్యాసాన్ని, బకాయిల జాప్యాన్ని పరిష్కరించకపోతే ఆర్థిక స్తోమత లేని రోగుల బకాయిలను వెంటనే విడుదల చేయడం ద్వారా మాత్రమే ఈ సంక్షోభాన్ని నివారించగలదు. బకాయిల జాప్యాన్ని విశాఖపట్నం వంటి నగరాల్లో రాష్ట్ర బకాయిల జాప్యాన్ని ఆరోగ్య పథకాల విషయంలో జరిగిన సమ్మెలు ఇప్పటికే వేలాది మంది రోగులకు లేనిపక్షంలో అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యం కేవలం కాగితాలకే పరిమితమై.. సామాన్యుడు వైద్యం కోసం అప్పుల పాలయ్యే ప్రమాదం పొంచి ఉంది.

# విశాఖ డెయిరీపై విచారణ బుట్టదాఖలేనా

**నాడు కస్సుబుస్సుమన్న స్పీకర్ అయ్యన్న నోట మాటేది**

**రెండేళ్లు కావస్తున్నా అడుగు ముందుకేయని శాసనసభా సంఘం**

**గ్రేటర్ విశాఖ బ్యూరో :**



'విశాఖ డెయిరీ అవినీతి, అక్రమాల ఫైలును మూసేసిట్టేనా? విశాఖ డెయిరీ చైర్మన్‌కు ఆడారి ఆనంద్‌కుమార్‌కు క్లీన్ చిట్ ఇచ్చేసినట్టేనా?' అంటూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పాడి రైతుల్లో తాజాగా టిడిపి కూటమి పాలన తీరుపై చర్చ జరుగుతోంది. విచారణకు శాసనసభా సంఘం ఏర్పాటు చేసి రెండేళ్లు కావస్తున్నా అడుగు ముందుకు పడకపోవడం విమర్శలకు తావిస్తోంది. రైతుల పేరుతో రూ.కోట్లు కొల్లగొట్టి సొంత ఖాతాలకు మళ్లించినట్లు వచ్చిన అభియోగాలపై విశాఖకు చెందిన ప్రస్తుత బిజెపి నాయకుడు (2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి) ఆడారి ఆనంద్‌కుమార్‌పై రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన శాసనసభా సంఘాన్ని వేసింది. నర్సీపట్నం టిడిపి ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో విశాఖ డెయిరీపై అవినీతి ఆరోపణలు అప్పట్లో చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ అనేక మంది రాజకీయ నాయకులు, కార్పొరేట్లు ఆర్థిక నేరాలకు పాల్పడి ఆ తర్వాత బిజెపిలో చేరుతున్నారు. అనంతరం వారిపై విచారణ అక్కడితో ఆగిపోతోంది. ఎటువంటి చర్యలూ ఉండడం లేదు. విశాఖ డెయిరీ విషయంలోనూ ఇదే జరిగిందని పరిశీలకులు అంటున్నారు. సభాసంఘం ఏర్పాటు తర్వాత ఆనంద్‌కుమార్ వైసిపిని వీడి బిజెపిలో చేరారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామిగా ఉన్నందున, ఆనంద్‌కుమార్‌పై చర్యలు తీసుకుంటే బిజెపికి కోపం వస్తుందనే ఉద్దేశంతోనే విచారణ అటకెక్కిందని ప్రచారం జరుగుతోంది. బిజెపి అధ్యక్షులు పురంధేశ్వరి సమక్షంలో 2024 డిసెంబరు 25న బిజెపిలో చేరిన ఆనంద్‌కుమార్ ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిలో ఉన్నారు. రాష్ట్రంలో అధికారం పాలుపంచుకుంటున్న టిడిపి, బిజెపి, జనసేన ఒక్కటై డెయిరీ అక్రమార్కుడు ఆనంద్‌కుమార్ ఫైలును తొక్కిపట్టేశాయన్న చర్చ తాజాగా ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజల్లోనూ, పాల రైతుల్లోనూ పెద్ద ఎత్తున సాగుతోంది. ప్రశ్నించడానికే పార్టీని పెట్టానని చెప్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ దీనిపై నోరు మెదపకపోవడం విమర్శలకు తావిస్తోంది. అనకాపల్లి బిజెపి ఎంపి సిఎం రమేష్, సుజనా చౌదరిలపై కూడా గతంలో విచారణలు ఈ విధంగానే అటకెక్కడాన్ని ఈ సందర్భంగా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. కమిటీ నివేదిక 2 నెలల్లో అని చెప్పి విశాఖ డెయిరీ అక్రమాలు అన్నీ ఇన్నీ కావని, రైతులకు దక్కాల్సిన రూ.వందల కోట్లను కుటుంబ విలాసాలకు దారి మళ్లించారని స్పీకర్ అయ్యన్నపాత్రుడుతోపాటు పలువురు టిడిపి నాయకులు అప్పట్లో ఆరోపణలు చేశారు. రెండు నెలల్లో విచారణ పూర్తి చేసి బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షిస్తామని శాసనసభా సంఘం చైర్మన్ జ్యోతుల నెహ్రూ అప్పట్లో ప్రకటించారు. రెండేళ్లు కావస్తున్నా విచారణ ఏమైందనే విషయం నేటికీ ప్రకటించలేదు. విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన పాడి రైతులు స్వయంగా అక్రమాల చిట్టాలను టిడిపి నేతలకు పలుమార్లు అందించారు. విశాఖ డెయిరీ యాజమాన్యం లీటరు ఆవు పాలు రైతుల నుంచి రూ.30కు సేకరించి మార్కెట్లో రూ.60కు అమ్ముకుని రూ.వేల కోట్లు ఆర్జించిందని, బోనస్‌లు, పాల ధర వ్యత్యాసాన్ని ఏళ్ల తరబడి చెల్లించలేదని ఆరోపణలు ఉన్నాయి. సహకార రంగంలోని విశాఖ డెయిరీని టిడిపి హయాంలో డెయిరీ యాజమాన్యం కంపెనీ చట్టంలోకి మార్చేసింది. అప్పటి నుంచి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. 2025 మే 16న జ్యోతుల నెహ్రూ స్వయంగా విశాఖ షీలానగర్‌లోని విశాఖ డెయిరీని సందర్శించి డెయిరీ అక్రమాలపైనా, ఆర్థిక అవకతవకలపైనా పాడి రైతులు తనను కలిసి అనేక ఫిర్యాదులు అందజేశారని, విచారణ జరిపి నిజాలు నిగ్గు తేలుస్తామని, చట్టం నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరని గతంలో ప్రకటించారు. అయినా, ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

# కరెంట్ లేకపోతే గెడ్డ నీరే గతి

**రావికమతం (అనకాపల్లి) :**



విద్యుత్ సరఫరా లేక మంచినీటి కోసం ఆదివాసీల తిప్పలు. తాగు నీటి కోసం జెడ్ జోగంపేట గిరిజనులకు తప్పని కష్టాలు వేసవిలో ఆదివాసీ గిరిజనులకు కష్టాలు తప్పడం లేదు. మంచినీటి కోసం వారి ఇక్కట్లను ఎవరూ పట్టించుకోవడం లేదు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ జెడ్ జోగంపేట గ్రామంలో ఎస్టీ కొండదొర తెగకు చెందిన 64 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆ గ్రామంలో వాటర్ ట్యాంక్ ఉంది. అయితే రెండ్రోజులుగా ఇక్కడ విద్యుత్ సరఫరా లేదు. కల్యాణలోవ రిజర్వాయర్ వరకు అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలొస్తే తమ గ్రామాలకు గెడ్డ నీరే గతి అని వాపోతున్నారు. తాగునీటికి ప్రత్యామ్నాయంగా కనీసం బోరు బావి కూడా అందుబాట్లో లేదంటున్నారు. ఉన్న రెండు బోర్లూ పని చేయడం లేదు. వర్షాలొచ్చే ప్రతిసారీ అంతేనని, విద్యుత్ సరఫరా కట్ అయిపోతే నీరుండడం లేదని ఆ కుటుంబాలన్నీ మొత్తుకుంటున్నాయి. పెద్దగెడ్డలో నీళ్లు తెచ్చుకుని సరిపెట్టుకుంటున్నామని, మంచినీళ్ల కోసం పనులు మానుకొని గెడ్డకి వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు చొరవ చూపించి ప్రత్యామ్నాయాలు ఏర్పాటు చేయాలని ఆదివారం గ్రామస్తులు వినూత్న రీతిలో ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో కొండపల్లి నూకరత్నం. చీడిపెల్లి గోవిందమ్మ బిడ్డ జర్నీ తులసి మహిళలు పాల్గొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కరెంట్ సమస్య పరిష్కారం చేసి ప్రత్యామ్నాయంగా బోరు ఏర్పాటు చేసి నీరు ఇవ్వాలని సిపిఎం నాయకులు పాంగి చంద్రయ్య సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు డిమాండ్ చేయడం జరిగింది.

# పరవాడ పెట్రోల్ బంకుల్లో "నో స్టాక్" బోర్డులు

**విని యోగదారులకు తీవ్ర ఇబ్బందులు**

**పరవాడ ( అనకాపల్లి జిల్లా ) :**




పరవాడ మండలంలోని పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కొరత తీవ్రంగా ఏర్పడింది. దీంతో బంకుల వద్ద "నో స్టాక్" బోర్డులు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ పనులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు ఇంధనం కోసం ఒక బంక్ నుంచి మరొక బంక్‌కు తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని బంకుల్లో గంటల కొద్దీ వేచి ఉన్నా పెట్రోల్ అందకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి వల్ల ఆటోలు, బైకులు, ఇతర వాహనాల రాకపోకలు కూడా ప్రభావితమవుతున్నాయి. అత్యవసర సేవలకు కూడా ఆటంకం కలుగుతున్నట్లు స్థానికులు తెలిపారు. పెట్రోల్ సరఫరాలో అంతరాయం ఏర్పడటమే ఈ సమస్యకు కారణమని బంక్ యజమానులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సరఫరా పునరుద్ధరించాలని గంటల కొద్దీ వేచి ఉన్నా పెట్రోల్ అందకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి వల్ల ఆటోలు, బైకులు, ఇతర వాహనాల రాకపోకలు కూడా ప్రభావితమవుతున్నాయి. అత్యవసర సేవలకు కూడా ఆటంకం కలుగుతున్నట్లు స్థానికులు తెలిపారు.ప్రజలు కోరుతున్నారు.

# నిధులు విడుదల -ఎమ్మెల్యే ప్రారంభం కానీ మంచినీళ్ల కోసం భిక్షాటన

**మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ ఖాళీ బిందెలు పట్టుకొని భిక్షాటన**

**రావికమతం (అనకాపల్లి) :**



అనకాపల్లి జిల్లా రావికమతం మండలం కొత్తకోట మేజర్ పంచాయతీ పరిధిలో అంబేద్కర్ కాలనీలో కూరపాటి శారద ఇంటి వద్ద వీధి లో ఉన్న ప్రజలకు గత ఏడు నెలల నుండి మంచినీరు రావడం లేదు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటా కొళాయిలు ఏర్పాటు చేశారు. వాటిని వేసి 15 రోజులు మాత్రమే ఉంచారు. రూ.7 కోట్ల66 లక్షల రూపాయలు నిధులు ఖర్చు పెట్టారు. 13-3-2024 స్థానిక శాసనసభ్యులు ధర్మశ్రీ జలజీవన్ మిషన్ ను అక్కడ ప్రారంభించారు. ఈ కొళాయిల్లో ఇప్పుడు నీరు సరిగ్గా రావడం లేదు. మంచి నీటి కోసమే గత ఏప్రిల్ 5వ తేదీన గ్రామస్తులంతా ఆందోళన నిర్వహించడం జరిగింది. కొత్తకోట స్పెషల్ ఆఫీసర్. ఎంపీడీవో స్వయాన పరిశీలన చేసి మంచి నీటి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటికీ కూడా మంచినీరు రాకపోవడంతో తేదీ : 13-4-2026 నర్సీపట్నం ఆర్ డి ఓ 202604133808) ఫిర్యాదుని రిజిస్ట్రేషన్ చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి వారికి దరఖాస్తును పరిశీలించాలని చెప్పడం జరిగింది. నేటికి పది రోజులు అవుతున్నా పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కనీసం దళిత కాలనీల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. మంచి నీళ్ల కోసం ఇతర వర్గాల వారి ఇంటికెళ్లి కాస్త తాగడానికి మంచి నీరు ఇవ్వండమ్మా అంటూ అడుక్కునే పరిస్థితి ఏర్పడింది. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఒక వ్యక్తికి 50 లీటర్లు రక్షిత మంచినీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అయితే స్థానిక అధికారులు మాత్రం వీటిని పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం కనీసం మంచినీళ్లు సరఫరా చేయలేని పరిస్థితిలో ఉంది అని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ప్రతి ఇంటికి ఇంటి పన్ను చెల్లించామనీ, కానీ తమకు ఇంతవరకు మంచినీళ్లు మాత్రం ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మంచినీటి సరఫరా చేయాలని, ఖాళీ బిందెలు పట్టుకొని భిక్షాటన చేస్తూ. ఇంటింటికి వెళ్లి మంచి నీళ్లను తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. తక్షణమే మంచి నీటి సమస్యను పరిష్కారం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పూడి అర్జున్ రావు కే శారద. పూడి స్వర్ణకుమారి పూడి చిన్నమ్మలో బి దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం -కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ

**పీజీఆర్ఎస్ ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం**

**కాకినాడ :**



ప్రజలనుంచి పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) ద్వారా అందుతున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కారం అందించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ విభాగాల సెక్షన్ హెడ్స్‌తో పీజీఆర్ఎస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అర్జీదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం ఉండాలని సూచించారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు కేవలం నమోదు చేయడానికే పరిమితం కాకుండా, వాటికి శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నగరంలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల పురోగతి, స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహణ తదితర అంశాలపై కూడా సమీక్ష నిర్వహించినట్లు కమిషనర్ తెలిపారు. నగర అభివృద్ధికి సంబంధించి ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జనగణన-2027కు ప్రణాళికాబద్ధ చర్యలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న జనగణన-2027 కార్యక్రమాన్ని కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. జనగణన సర్వే కోసం ఇంటింటికీ వచ్చే సిబ్బందికి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో అందించి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు లక్ష్యం. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థకు ఉత్తమ ర్యాంకు సాధించేలా ప్రజలు భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు. నగర పరిశుభ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛత యాప్ ద్వారా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమాన్ని కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. జనగణన సర్వే కోసం ఇంటింటికీ వచ్చే సిబ్బందికి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో అందించి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు లక్ష్యం. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థకు ఉత్తమ ర్యాంకు సాధించేలా ప్రజలు భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు. నగర పరిశు భ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛత యాప్ ద్వారా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాన్ని కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. జనగణన సర్వే కోసం ఇంటింటికీ వచ్చే సిబ్బందికి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో అందించి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు లక్ష్యం. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థకు ఉత్తమ ర్యాంకు సాధించేలా ప్రజలు భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు. నగర పరిశుభ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛత యాప్ ద్వారా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాన్ని కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. జనగణన సర్వే కోసం ఇంటింటికీ వచ్చే సిబ్బందికి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో అందించి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు లక్ష్యం. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థకు ఉత్తమ ర్యాంకు సాధించేలా ప్రజలు భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు. నగర పరిశు భ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛత యాప్ ద్వారా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాన్ని కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వెల్లడించారు. జనగణన సర్వే కోసం ఇంటింటికీ వచ్చే సిబ్బందికి కుటుంబ సభ్యుల వివరాలను పూర్తిస్థాయిలో అందించి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఉత్తమ ర్యాంకు లక్ష్యం. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో కాకినాడ నగరపాలక సంస్థకు ఉత్తమ ర్యాంకు సాధించేలా ప్రజలు భాగస్వామ్యం కావాలని కమిషనర్ కోరారు. నగర పరిశుభ్రతపై తమ అభిప్రాయాలను స్వచ్ఛత యాప్ ద్వారా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పృథ్వీ చరణ్, సెక్రటరీ లక్ష్మి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ కనకారావు, టీపీఆర్ఓ శైలజ, అకౌంటెంట్ రామశాస్త్రి, సూపరింటెండెంట్ సీతారాం తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె వెలుగు



# నంద్యాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం





రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ కి ఘన నివాళులు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నందు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం మరియు తలస్మియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనన్ట్ కి ఘన నివాళులు అర్పించి, రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవ వేడుక లో భాగంగా కేక్ కట్ చేసి, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లి పిల్లల వార్డులో అందరికీ పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ ఎం ఓ ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ రఫీక్, ప్రముఖ వ్యాపారవేత్త గోళ్ళ సుదర్శనం, రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ మహిళ నాయకురాలు వసుందర దేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా దస్తగిరి పర్ల మాట్లాడుతూ యునైటెడ్ ఇన్ హ్యూమినిటి మానవత్వం కోసం ఏకమవుదాం అని నినాదంతో ఈ సంవత్సరం రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా రెడ్ క్రాస్ సేవలు కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసిన ప్రముఖ



పారిశ్రామికవేత్త గొల్ల సుదర్శన్ ని ఘనంగా సన్మానించడం జరిగిందని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు పిల్లలకు పండ్లు,బెడ్లు పంపించడం జరిగింది అన్నారు .సుదర్శన్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమాలకు భవిష్యత్తులో తన వంతుగా ఇంకా సహకరిస్తానని అన్నారు .హాస్పిటల్ ఇన్చార్జి సూపర్డెంట్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు తక్కువ ధరకే నాణ్యమైన మందులు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయడమే కాకుండా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా తల్లి పిల్లల వార్డులో ప్రతి ఒక్కరికి పనిలో బ్రేడ్లు పంపించడం చాలా సంతోషకరమని అన్నారు.

# ఆటంకాలు లేకుండా డబుల్ రైల్వే లైన్ పనులు





కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

ఈద్గా నుండి చెన్నమ్మ సర్కిల్‌కు రహదారి అనుసంధానం

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలో డబుల్ రైల్వే ట్రాక్ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. శుక్రవారం ఆయన ఈద్గా వద్ద డబుల్ ట్రాక్ వద్ద చేపట్టాల్సిన చర్యలను పరిశీలించారు. పైప్‌లైన్‌లు, కల్వర్టులు, డ్రైనేజీ కాలువల తరలింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని మున్సిపల్, ఆర్ & బి, జలవనరుల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలిసి పనులను చేపట్టాలని సూచించారు. నిర్మాణ సమయంలో ప్రత్యామ్నాయ రహదారి పనులను మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అదేవిధంగా ఈద్గా వద్ద రైల్వే ట్రాక్ పక్కన నుంచి ఇందిరమ్మ కట్ట మీదుగా చెన్నమ్మ సర్కిల్ సమీపంలోని జాతీయ రహదారికి అనుసంధానం చేసే నూతన మార్గ ప్రతిపాదనలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈ కృష్ణలత, రైల్వే, ఆర్ & బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు త్రాగునీరు ఇబ్బంది కలవకుండా చూడాలని బుట్టా ఫౌండేషన్ అధినేత శివ నీలకంఠ







నందవరం పల్లె వెలుగు మే 8

నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ మహాయోగి నాగలక్ష్మమ్మ అవ్వ జాతర మహోత్సవం సందర్భంగా వేలాదిగా తరలివస్తున్న భక్తజనులు, గ్రామ ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంటు సమన్వయకర్త, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక ని మండల ఉపాధ్యక్షులు షైక్ సాహెబ్, పెద్ద ఈరన్న శివ, చంద్రశేఖర్ ఆచారి, వీరేష్, వడ్డే గోపాల్, ప్రతాప్, వీరుపాక్షి, సూరి, సంబమూర్తి, మినిగి వీరేష్ తదితరులు ఆమెకు విన్నవించడం జరిగింది. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో జాతరకు విచ్చేస్తున్న భక్తజనులకు తాగునీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరగా, బుట్టా రేణుక వెంటనే స్పందించి తన భర్త, బుట్టా సేవా సంస్థ అధినేత బుట్టా శివ నీలకంఠ కి విషయం తెలియజేశారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆయన సైతం మానవత్వంతో స్పందిస్తూ బుట్టా సేవా సంస్థ ఆధ్వర్యంలో కనకవీడు గ్రామంలో ప్రత్యేకంగా తాగునీటి వాహనాలను ఏర్పాటు చేయించారు. ఈ వాహనాల ద్వారా జాతరకు విచ్చేసిన భక్తజనులకు, గ్రామ ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. ఎండ తీవ్రత మధ్య భక్తజనుల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ సేవా కార్యక్రమంపై గ్రామ ప్రజలు, భక్తజనులు హర్షం వ్యక్తం చేస్తూ బుట్టా రేణుక కి, బుట్టా శివ నీలకంఠ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించి న్యాయం చేయండి

మాజీ కేంద్రమంత్రి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి వినతి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 8

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించేలా అసెంబ్లీ తీర్మానం చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ దళిత ప్రజా సంఘాలైన ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, మాల మహానాడు, బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, దళిత రచయితల సంఘం (దరసం), ఎరుకల హక్కుల పోరాట సమితి సంఘాల నాయకులు డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ "కదిరికోట ఆదెన్న" ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల ఓ కార్యక్రమానికి హాజరవ్వడానికి మంత్రాలయం నకు వెళుతుండగా మార్గమధ్యలో ఎమ్మిగనూరు నందు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నేతలు మాట్లాడుతూ.మతం తో సంబంధం లేకుండా దళితులకు రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరారు.1956 లో సిక్కు మతంలో మారిన దళితులను, 1990 లో బౌద్ధ మతంలోకి మారిన దళితులను ఎస్సీలుగా గుర్తించారని, రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదిక ప్రకారం క్రైస్తవ మతంలోకి మారిన దళితులను ఎస్సీలుగా గుర్తించాలని విన్నవించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు అందరినీ కలిసి వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ దళిత క్రైస్తవుల సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్తానని దళిత సంఘాల నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, దళిత రచయితల సంఘం (ద రసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్, బేడ, బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, కెవిపిఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు సప్పోగు తిమ్మన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహాదేవ్ మాదిగ, ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు టీచర్ ఎరుకుల కృష్ణ, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు మాల సత్య, కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి చేయూత




ఆదోని రూరల్ పల్లె వెలుగు :

కర్నూలు జిల్లా కౌతాళం మండలం తోవి గ్రామానికి చెందిన యువకుడు రమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరాడు. మొదట రక్తహీనత సమస్యగా భావించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలులోని మెడికవర్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా, వైద్య పరీక్షల్లో అతని రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్నట్లు వెల్లడైంది. ఇంకా 20 ఏళ్లు కూడా నిండని రమేష్ పరిస్థితి తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన వారు కావడంతో కొంతకాలంగా డయాలసిస్ చేయిస్తూ వచ్చారు. అయితే కిడ్నీ మార్పిడి చేస్తేనే ప్రాణాపాయం తప్పుతుందని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులే దాతలుగా ఉండాలని చెప్పారు. దీంతో కన్నతల్లి గోవిందమ్మ తన కొడుకుకు కిడ్నీ దానం చేయడానికి ముందుకొచ్చి మాతృ ప్రేమను చాటుకుంది. ఆరు నెలల క్రితం మేడికవర్ హాస్పిటల్ లో నిర్వహించిన కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతమైంది. ప్రస్తుతం రమేష్‌తో పాటు గోవిందమ్మ కూడా ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఆదోనిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిడ్నీ నిపుణుడు డాక్టర్ సిద్ధార్థ్ ఏరూర మాట్లాడుతూ కుటుంబ సభ్యులు కిడ్నీ దాతలుగా ముందుకు వస్తే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని, కిడ్నీ వ్యాధులపై ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# మద్దిలేటి స్వామి ఆలయం లో రూములు కాళీలు లేవు.. లేవు..

-సామాన్య,పేద, మధ్యతరగతి భక్తులకు ఆలయంలో రూములు దొరకని వైనం





పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( మే 8 ):--

-రాజకీయ నాయకులకు, ఉన్నత హోదా కలిగిన వారికి మాత్రమే, ఎల్లప్పుడూ వాళ్లకు టెంపుల్ లో రూములు. ఆలయ ఉప కమిషనర్ రూమ్ బుకింగ్ లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భక్తుల విన్నపం ఆలయ ఉన్నత అధికారులు పేద ప్రజలకు, భక్తాదులకు రూమ్ లను ఇచ్చేలా సత్వర చర్యలు తీసుకోవాలని భక్తులు , ప్రజల విజ్ఞప్తి. బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన మద్దిలేటి దేవస్థానం లో రూము లు దొరుకక నానా ఇబ్బందులకు గురవుతున్నామని భక్తాదులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. వారు మాట్లాడుతూ... పెళ్లిళ్లు, తల వెంట్రుకలు, వేరే ఫంక్షన్లు మద్దిలేటి స్వామిలో చేసుకోవాలంటే, రూములు దొరుకుతాయో లేదో అని ఆందోళన చెందుతున్నామన్నారు. ఎప్పుడూ అడిగినా, ముందుగానే రూములు బుక్ అయ్యాయని ఆలయ సిబ్బంది చెబుతున్నారని అన్నారు. రాజకీయ నాయకులకు, హోదా కలిగిన అధికారులకు ఫోన్ కాల్ ద్వారానే రూములు బుక్ అవుతున్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనా ఆలయ ఉన్నతాధికారులు సాధారణ ప్రజలకు, భక్తాదుల అందరికీ రూములు ఇచ్చేలా ప్రత్యేక చర్య తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలయ ఉప కమిషనర్ వివరణ ఇస్తూ... భవిష్యత్తులో భక్తుల సహకారంతో మరిన్ని రూములు నిర్మించి , రానున్న రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన అన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పల్లోలి

నాటక రచయిత, దర్శకుడు పల్లోలి శేఖర్ బాబుకు ఘన సన్మానం

కొలిమిగుండ్ల: మే 8 (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-

బహుముఖ ప్రజ్ఞాశాలి పల్లోలి శేఖర్ బాబు అని భూగర్భ గనుల శాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ వీడి రాజ గోపాల్, మరియు శ్రీ సాయి నాథ్ మినరల్స్ అధినేత పేరం బయపు రెడ్డి సంయుక్తంగా అన్నారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన నాటక రచయిత, దర్శకుడు పల్లోలి శేఖర్ బాబుకు ఘన సన్మానం నిర్వహించబడినది. కొలిమిగుండ్లలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ సాయి సేవ ట్రస్టు, కళా స్రవంతి సాహితీ సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ సాయి సదన్ ఆడిటోరియంలో (ఓం నమో నారసింహ) చారిత్రక నాటకం మరియు విప్లవ వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు నాటకం ప్రదర్శించబడినది. ఓం నమో నరసింహ చారిత్రక నాటకం , మరియు విప్లవ వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజుఅనే ఈ రెండు నాటకముల ను పల్లోలి శేఖర్ బాబు రచించి, స్క్రీన్ ప్లే దర్శకత్వం లో ప్రదర్శించారు. అలాగే శ్రీకృష్ణ తులాభారం , భవాని సీను , శ్రీ కృష్ణాష్టమి సీను, మాయల మరాఠీ మొదలగు పౌరాణిక నాటకాలును, మరియు రాష్ట్రస్థాయి మయసభ దుర్యోధనుని ఏకపాత్రాభినయం పోటీలు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూగర్భ గనుల శాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ వి డి రాజగోపాల్, సాయినాథ్ మేనరల్స్ అధినేత శ్రీ పేరం బయప రెడ్డి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఏ .ఎల్ కృష్ణారెడ్డి లు కవి, రచయిత , నటుడు, దర్శకుడు అయిన పల్లోలి శేఖర్ బాబును శాలువా కప్పి , మెమెంటో తో ఘనంగా సన్మానించారు. కవిగా, రచయితగా, నాటక దర్శకునిగా, ప్రయోక్తగా సమర్థవంతంగా నిర్వహించారని, పల్లోలి శేఖర్ బాబు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితు వైవిఎస్ నారాయణ రెడ్డి, శ్రీ షిరిడి సాయి సేవ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ వీడి రామకృష్ణ, పౌరాణిక కళాకారులు కావలి పెద్దయ్య వాల్మీకి , ఓం నమో నారసింహ నాటకం కళాకారులు గూడూరు నాగేశ్వర్ రెడ్డి, మూరపోయిన శ్రీరాములు , తలారి శ్రీనివాసులు, కదిరి లక్ష్మిరెడ్డి , సానబోయిన చంద్రశేఖర్, అర్చకులు ప్రసాదరావు స్వామి, వి .వెంకట స్వామి, పెనుగొండ సాలయ్య, ఎస్పీ పెద్దిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ వాల్మీకి, ఓరామ పుల్లయ్య, ఈ. శివ శంకర్, డాన్స్ మాస్టర్ పద్మ, కళాకారులు పాల్గొన్నారు.



# దొంగతనాలపై పోలీసు వారి హెచ్చరికలు

ప్రజల సహకారంతో చోరీల నివారణ సాధ్యం....ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్ .




నంద్యాల జిల్లా వేసవి కాలంలో పగలు మరియు రాత్రి సమయంలో ఇళ్ల దొంగతనాలు, చోరీ ఘటనలు జరిగే అవకాశం ఉన్నందున నంద్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలియజేశారు. సూచనలు ఊరికి లేదా ప్రయాణానికి వెళ్లే ముందు తప్పనిసరిగా మీ పరిధిలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. ఇంటికి సెంట్రల్ లాక్ వాడండి, నాణ్యమైన తాళాలు పెట్టండి, బయట గేటుకు లోపలి నుండి తాళం వేసి ఉంచండి. బంగారం, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఎక్కువగా ఉంచకుండా బ్యాంకు లాకర్‌లో భద్రపరచండి. బీరువాకు తాళం వేసిన తరువాత, తాళాము చెవులు బీరువా పైన కాని, బీరువాలోని బట్టల క్రింద కానీ, లేదా ప్రక్కన గోడకు తగిలించడము కానీ చేయరాదు. ఇంటిని వదిలి వెళ్లే సందర్భంలో పొరుగు వారికి సమాచారం ఇవ్వండి. ఇంటి తలుపులు, కిటికీలు ఎప్పుడూ సరిగా మూసి తాళాలు వేయాలి. కొత్త లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే100,112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. గేటెడ్ కమ్యూనిటీ , అపార్ట్మెంట్స్ మరియు కాలనీలలో తప్పనిసరిగా సీసీ కెమెరా అమర్చుకొని మరియు నైట్ వాచ్మెన్ వేసవి సెలవులు అయిపోయేంతవరకు అయిన ఏర్పాటు చేసుకోవాలి. స్త్రీలు బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు లేదా ఉదయము, సాయంత్రము వాకింగ్ కి వెళ్ళేటప్పుడు, మెడలోని బంగారు ఆభరణాలు కనిపించకుండా కవర్ చేసుకుంటే మంచిది. తద్వాతా చైన్ స్నాచింగ్ నేరములు జరగకుండా నివారించేందుకు వీలవుతుంది. రద్దీ ఉన్న ప్రదేశాలలో, బస్సులు ఎక్కేటప్పుడు మీ సెల్ ఫోన్ లు, పర్సుల మీద ఎప్పుడు దృష్టి ఉంచండి. మీ ప్రక్కన ఉన్న ఆపరిచిత వ్యక్తులను ఎప్పుడు ఆనుమానాస్పదముగానే చూడండి. ఏటీఎం ల వద్ద అపరిచిత వ్యక్తుల ద్వారా మీ యొక్క ఏటీఎం కార్డ్ ని వారికి ఇచ్చి ఏటీఎం లో లావాదేవీలను చేయించరాదు. అలాంటి వారు మీ యొక్క ఏటీఎం కార్డ్ ని మార్పు చేసి మోసం చేస్తారు. బ్యాంకుల వద్ద డబ్బు డ్రా చేసుకొని వెల్లునపుడు ( అటెన్షన్ డైవర్షన్ (గ్రూప్స్) దృష్టి మరల్చి దొంగతనాలు చేసే అవకాశం ఉంది. ప్రజల సహకారంతో చోరీల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# దశాబ్దాల క్రమ బద్ధీకరణ సమస్యకు క్షణాల్లో పరిష్కారం









కే. సత్యనారాయణ, సాయిభగీచ వెంచర్, లక్ష్మీపురం



చల్లా ఓబులేసు, కమిషనర్ -కర్నూలు నగరపాలక సంస్థ



ఏ.సాయినాథ్ ఆదిత్య నగర్ వెంచర్




ఎల్ఆర్‌యస్ మేళా మరో రెండు రోజులు

త్వరగా క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు నగరంలో సొంతిల్లు కట్టుకోవాలనే ఆశతో, తక్కువ ధరకు లభిస్తోందనే నమ్మకంతో అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయిన ఎంతోమంది ప్రజలకు ఇప్పుడు ఊరట లభిస్తోంది. రియల్టర్ల మాటలు నమ్మి, దశాబ్దాలుగా మౌలిక సదుపాయాలు లేక, బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఇప్పుడు ఎల్ఆర్‌యస్ మేళాలో క్షణాల్లో క్రమబద్ధీకరణ పత్రాలు పొందుతున్నారు. ఎల్ఆర్‌యస్ మేళాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీవల ఎల్ఆర్‌యస్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. 800కు పైగా దరఖాస్తులు షార్ట్‌ఫాల్, ఫీ ఇంటిమేషన్ తదితర సమస్యల కారణంగా నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ప్రత్యేక చొరవ తీసుకుని, పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బంది, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలతో కలిసి స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఎల్ఆర్‌యస్ మేళాకు శ్రీకారం చుట్టారు. తొలుత గురు, శుక్రవారాల్లో నిర్వహించగా, విశేష స్పందన దృష్ట్యా మరో రెండు రోజుల పాటు మేళాను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో శని, ఆదివారాలు సైతం మేళా కొనసాగనుంది. క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలు. ఎల్ఆర్‌యస్ పథకానికి దరఖాస్తు చేసుకుని ఫీ ఇంటిమేషన్ వచ్చిన వారు, అలాగే షార్ట్‌ఫాల్‌కు సంబంధించిన అవసరమైన పత్రాలు సమర్పించని వెంచర్లపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. కాబట్టి దరఖాస్తుదారులు ఎల్ఆర్‌యస్ కోసం ఎదురుచూస్తున్నాం. రాకరాక ఈ పథకం వచ్చింది. దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఎల్‌టిపి, అధికారుల మధ్య సమన్వయం లేక ప్రక్రియ పూర్తి కాలేదు. మేళాలో అందరూ ఒకేచోట అందుబాటులో ఉండటంతో అక్కడికక్కడే ప్రొసీడింగ్స్ అందజేశారు. కే. సత్యనారాయణ, సాయిభగీచ వెంచర్, లక్ష్మీపురం కమిషనర్‌కు ధన్యవాదాలు తాను ఎల్ఆర్‌యస్ పథకానికి దరఖాస్తు చేసుకుని ఆరు నెలలు దాటిందన్నారు. అధికారులు, ఎల్‌టిపిల మధ్య సమన్వయం లేకపోవడంతో తమకు తెలియకే నెలల తరబడి కాలయాపన జరిగిందన్నారు. ఎల్ఆర్‌యస్ మేళా వల్ల ఒక్కరోజులోనే తమ సమస్య పరిష్కారమైందని, కమిషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ.సాయినాథ్ ఆదిత్య నగర్ వెంచర్,

# నిబంధనలు పాటించకపోతే చర్యలు

విశాఖ కలెక్టరేట్ : పల్లె వెలుగు -మే 8



భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, కార్మికుల సంక్షేమ చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. విశాఖపట్టణం జిల్లాలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. బుధవారం జిల్లాలోని పలు నిర్మాణ ప్రదేశాలను పరిశీలించారు. ఎండాడలో ఎంకె.వన్, సాగర్ నగర్‌లో బూరుగుపల్లి సాగర్, మధురవాడ ఐటి సెజ్ పరిధిలో నార్త్ స్టార్ గోల్డెన్ వాలీ సంస్థల ప్రాజెక్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం, చట్టం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, సౌలభ్యాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా లేబర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీల్లో పలు లోపాలు బయటపడ్డాయని, ముఖ్యంగా అనేక ప్రదేశాల్లో కార్మికులకు కనీస అవసరమైన బాత్రూమ్ సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని గుర్తించినట్లు చెప్పారు. కార్మికులు మాస్కులు, గ్లౌజ్‌లు, హెల్మెట్లు, సేఫ్టీ బూట్లు వంటి రక్షణ పరికరాలు వినియోగించడం లేదని గమనించామన్నారు. సిమెంట్, ధూళి మధ్య పని చేసే కార్మికుల ఆరోగ్యానికి ఇది తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించామన్నారు. కాబట్టి భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి చేయాలని కార్మిక శాఖ అధికారులను, యజమానులను ఆదేశించినట్లు వివరించారు.

# నంద్యాల జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి









-ప్రమాదకర బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు మరియు మెరుగుదల పనులు ముమ్మరం

-నేడు బనగానపల్లి ,బేతంచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్ల పరిశీలన.

-గుర్తించిన 29 ప్రమాదకర ప్రాంతాలపై వేగవంతమైన పరిష్కార చర్యలు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మరియు ప్రయాణికుల భద్రతను మెరుగుపరిచేందుకు జిల్లా యంత్రాంగం కీలక చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 29 ప్రమాదకర బ్లాక్ స్పాట్‌లను గుర్తించినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మరియు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు చివరి షెడ్యూల్లో భాగంగా నేడు సంబంధిత అధికారులు బనగానపల్లి ,బేతంచెర్ల పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్లను నేరుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పర్యటన మరియు పరిశీలన వివరాలు: మొదటి విడత 29.04.2026 జాతీయ రహదారి (ఎన్ హెచ్ 44) పరిధిలో ఉన్న 9 బ్లాక్ స్పాట్‌లను జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ స్వయంగా సందర్శించి పరిశీలించడంతో పాటు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రత్యక ప్రణాళికలను రూపొందించి అమలుచెయ్యాలని సంబందిత అదికారులను ఆదేశించడం జరిగింది. రెండవ విడత: 02-05-2026 న నంద్యాల పట్టణంలోని 6 ముఖ్యమైన ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్‌లను సంబంధిత అధికారులు తనిఖీ చేశారు. మూడవ విడత

05.05.2026 న డోన్ టౌన్ మరియు ఆ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎన్ హెచ్-44 నందు 07 ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను సంబంధిత అధికారులు తనిఖీ చేశారు. నాలుగవ విడత నేడు 08.05.2026 న బనగానపల్లి బేతంచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్లను అనగా దద్దనాల చెరువు, అవుకుమెట్ట, రాళ్ల కొత్తూరు, అయ్యలచెరువు బేతంచెర్ల , ఆర్ఎస్ రంగాపురం, చిన్న మల్కాపురం మొదలగు ప్రాంతాలలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. నిర్ణయించిన ప్రధాన మెరుగుదల చర్యలు: నంద్యాల జిల్లాలోని గుర్తించిన 29 బ్లాక్ స్పాట్లను సంబంధిత అధికారులు పరిశీలించి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల వాటి అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అమలుకు క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రమాదాల నివారణకు అవసరమైన చోట భారీకేటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మరియు రెయిలింగ్ ను, మరియు ఘాట్ రోడ్ల వద్ద రోడ్డు వెడల్పు చేసే ప్రక్రియను, సోలార్ బ్లింకర్స్, రంబుల్ స్ట్రిక్స్ ను మరియు పూర్తిస్థాయి లైటింగ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. అంతేకాక స్పీడ్ బ్రేకర్లు, సరైన సైన్ బోర్డులు, మరియు రోడ్డు సేఫ్టీకి అవసరమైన ఇతర సూచికలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదకర మలుపులు మరియు జంక్షన్ల వద్ద తగినంత వెలుతురు లేకపోవడాన్ని గుర్తించి, అక్కడ కొత్తగా ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రోడ్డు గ్రేడియంట్ సరిగా లేని జంక్షన్ల వద్ద మరియు రోడ్డు వెడల్పు లేని ప్రాంతాలలో లోపాలను సరిదిద్దడం ద్వారా రాకపోకలను సులభతరం చేయనున్నారు. పై సూచనలను సంబంధిత విభాగాలకు సమర్పించి, తక్షణమే పనులు ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. నంద్యాల జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీవి నాగరాజు డిపో మేనేజర్ బనగానపల్లి, ఎ. చాన్ బాషా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పిఎస్, వెంకటేశ్వరరావు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బేతంచర్ల. సుమన్ డిప్యూటీ ఇంజనీర్, క్రాంతి కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ,డోన్. మధు ఏ ఈ ఈ, బేతంచెర్ల. మునిస్వామి ఏ ఈ ఈ నేషనల్ హైవే, భాస్కర్ రెడ్డి ఈ ఈ నేషనల్ హైవే కర్నూల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్‌పై హర్షం



నందిగామ : పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు పేర్కొన్నారు. గురువారం నాడు నందిగామలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారి కార్యాలయంలో నాయి బ్రాహ్మణుల షాపులకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నందుకు నాయి బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు కూటమి నేతలతో కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్ర మోదీ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. నాయి బ్రాహ్మణుల జీవనోపాధికి ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సంఘ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి వర్గానికి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘాల నాయకులు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ దారులు ఈ-కేవైసీ చేయించుకోవాలి



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లా కలెక్టర్ నంద్యాల జిల్లా వారు నంద్యాల జిల్లాలోని యావన్మంది రేషన్ ప్రజా పంపిణీ వ్యవస్థ లోని రేషన్ కార్డ్ దారులకు తెలియజేయడం ఏమనగా , జిల్లాలో తెల్ల రేషన్ కార్డ్ పొందిన లబ్దిదారులు ఈ-కేవైసీ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రకటన విడుదల చేయడం జరిగినది. జిల్లాలో మొత్తము 16,21,337 మంది యూనిట్స్ (సభ్యులు ) ఇప్పటివరకు 15,65,916 మంది మత్రమే ఈ-కేవైసీ చేసుకోవడం జరిగింది. ఇంకా 27,820 మంది ఈ-కేవైసీ చేసుకోలేదు. కావున ఈ-కేవైసీ చేసుకొని కార్డ్ దారులు అందరూ వెంటనే మీ సమీపం లోని రేషన్ దుకాణం లేదా గ్రామ, వార్డు సచివాలయం కు వెళ్ళి మీ వేలి ముద్రలు వేసి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో సూచించారు .రేషన్ ప్రజా పంపిణీ వ్యవస్థ లో పారదర్శకత కొరకు ప్రతి లబ్ది దారుడు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి అని తెలియజేయడం అయినది . ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి, రేషన్ పంపిణీ లో అక్రమాలను పూర్తి గా అరికట్టడానికి రేషన్ కార్డ్ లో వున్న ప్రతి సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బయో మెట్రిక్ వేలి ముద్రలు లేదా ఇరిస్ (కంటిపాప ) గుర్తింపు ద్వారా కార్డ్ లోని సభ్యుల వివరాలను ధృవీకరించడం జరుగుతుందని, తద్వారా లబ్దిదారులకు , ప్రభుత్వానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఈ-కేవైసీ వలన కలిగే కీలక ప్రయోజనాలు ఉన్నాయి. గతం లో మరణించిన వారు లేదా గ్రామం లో లేని వారి పేర్ల మీద రేషన్ తీసుకొనే అవకాశం ఉండేదని , కావున ఈ-కేవైసీ ద్వారా అటువంటి నకిలీ లబ్దిదారులను గుర్తించి తొలగించడం సులభ మవుతుంది అని అన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడానికి వీలుగా ప్రతి లబ్ది దారుడు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి అని తెలియజేయడం అయినది. నంద్యాల జిల్లా లో ఇంకా 27,820 మంది ఈ-కేవైసీ చేసుకోలేదు, కావున -కేవైసీ చేసుకొని కార్డ్ దారులు అందరూ వెంటనే మీ సమీపం లోని రేషన్ దుకాణం లేదా గ్రామ, వార్డు సచివాలయం కు వెళ్ళి మీ వేలి ముద్రలు వేసి ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో సూచించారు . ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయని పక్షం లో భవిష్యత్ లో రేషన్ సరుకులు ,ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు నిలిచి పోయే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో స్పష్టం చేశారు.

# తడిసిన ధాన్యం తరుగు తీయకుండా కొనుగోలు చేస్తాం

అన్నదాతలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తాం : మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం : పల్లె వెలుగు

అన్నదాతలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తామని తడిసిన ధాన్యాన్ని తరుగు తీయకుండా కొనుగోలు చేస్తామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం రాత్రి అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు శుక్రవారం పరిశీలించారు. రైతులను పరామర్శించారు. పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సతీష్ తో ఫోన్లో మాట్లాడారు. ధాన్యం పూర్తిగా తడిసిపోయి నిస్సహాయ స్థితిలో ఉన్న రైతుల దయనీయ పరిస్థితిని అధికారులకు వివరించారు. ఆరుకాలం పండించిన పంట నీటిపాలైందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అవసరమైతే రైతులు వారి ట్రాక్టర్లతో ధాన్యాన్ని తీసుకువస్తారని ఫోన్లో వివరించారు. బ్యాగులు కూడా సిద్ధంగా ఉన్నాయని, ధాన్యాన్ని దిగుమతి చేసేందుకు హమాలీలు కూడా ఇక్కడ సిద్ధంగా ఉన్నారన్నారు. తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సివిల్ సప్లయిస్ డిఎం సతీష్ ని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సతీష్ ఒక గంట వ్యవధిలోనే మైలవరం మార్కెట్ యార్డ్ కు నేరుగా వచ్చి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నవ్య శ్రీ, వైస్ చైర్మన్ చేబ్రోలు రాజు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 2,106 ఆవాసాల్లో తాగునీటి సమస్య

పరిష్కారానికి రూ.40.47 కోట్లతో ప్రణాళిక

పిఆర్ అండ్ ఆర్‌డి ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్



అమరావతి బ్యూరో : పల్లె వెలుగు

రాష్ట్రంలోని 251 మండలాల్లోని 2,106 ఆవాసాల్లో తాగునీటి సమస్య ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. ఈ ఆవాసాల్లో సమస్య పరిష్కారానికి రూ.40.47 కోట్లతో ప్రత్యేక కాంటింజెన్సీ ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఇందులో కరువు ప్రభావిత 28 మండలాలకు రూ.4.94 కోట్లు, మిగిలిన 223 మండలాలకు రూ.35.53 కోట్లు కేటాయించినట్లు వివరించారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సమస్యలపై తక్షణ స్పందన కోసం రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో డ్రౌట్ మానిటరింగ్ సెల్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ హెల్ప్‌లైన్, టోల్‌ఫ్రీ నెంబర్ 1,902 ద్వారా ప్రజా ఫిర్యాదులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ‘సమ్మర్ యాక్షన్ ప్లాన్2026’లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని వెల్లడించారు. చివరి ప్రత్యామ్నాయంగా వ్యక్తికి రోజుకు కనీసం 15 లీటర్ల తాగునీరు అందేలా ట్యాంకర్ల ద్వారా సరఫరా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్నమయ్య జిల్లాలో ఇప్పటికే 101 నివాస ప్రాంతాలకు తాగునీటి రవాణాకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 5 మండలాల్లోని 30 ఆవాస ప్రాంతాలకు 1,439 ట్యాంకర్ ట్రిప్‌ల ద్వారా నీటి సరఫరా కొనసాగుతోందన్నారు.

# జిజిహెచ్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన ఉధృతం

**రెండో రోజు కొనసాగిన సమ్మె**



**విజయవాడ అర్బన్ :**

విజయవాడ ప్రభుత్వాస్పత్రి కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుల ఆందోళన ఉధృతమైంది. మూడు నెలల వేతన బకాయిలు చెల్లించాలని, పిఎఫ్, ఇఎస్ఐ బకాయిలు జమ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి ప్రతినెల సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఆస్పత్రి కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు మంగళవారం కొనసాగింది. ధర్నా శిబిరం నుంచి ఆస్పత్రి సూపరింటెండెంట్ కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అధికారులు, కాంట్రాక్టర్ వచ్చి నిర్దిష్ట హామీ ఇవ్వాలని కార్మికులు పట్టుబట్టారు. సూపరింటెండెంట్, ఇతర అధికారులకు యూనియన్ నాయకులు, కార్మికులకు మధ్య చర్చలు జరిగినా, కాంట్రాక్టర్ పత్తా లేకపోవడంతో విఫలమయ్యాయి. వేతనాలు లేకపోవడంతో ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, పొదుపు సంఘాల రుణాలు చెల్లించలేక, కుటుంబ భారం మోయలేక పడుతున్న అవస్థలను అధికారుల దృష్టికి కార్మికులు తెచ్చారు. గత ఐదు నెలల నుండి కాంట్రాక్టర్ ఎవరో తెలియని పరిస్థితి నెలకొందని, ప్రతినెలా వేతనాల కోసం అడుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి సైతం మహిళా కార్మికులు ధర్నా శిబిరంలోనే ఉండి ఆందోళన కొనసాగిస్తున్నారు. కార్మికుల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిఐటియు, పలు కార్మిక సంఘాల నేతలు మద్దతు తెలిపారు. ఈ ఆందోళనలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కార్మిక సంఘాల నేతలు పి.కృష్ణ, కోటి, కమల, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి

**పేపరు మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎవి.నాగేశ్వరరావు**



**కడియం : పల్లె వెలుగు మే 08 .**

తూర్పు గోదావరి జిల్లా కడియంలోని ఎపి పేపర్ మిల్లు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, అక్రమ లాక్ అవుట్, సస్పెన్షన్లు ఎత్తి వేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎవి.నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కడియం పేపర్ మిల్లు వద్ద కార్మికుల నిరసన శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ యాజమాన్యం నిరంకుశ వైఖరి వల్లే కడియం కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. పర్మినెంట్ కార్మికులుగా ఉన్న 11 మంది యూనియన్ నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం అక్రమంగా సస్పెండ్ చేసిందని, ప్రభుత్వం అనుమతి లేకుండా ఏకపక్షంగా లాకౌట్ విధించడం దుర్మార్గమని అన్నారు. వేతన ఒప్పందం ముగిసి మూడేళ్లయినా యాజమాన్యం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పర్మినెంట్ కార్మికులు చేసే పనులను దీర్ఘ కాలంగా కాంట్రాక్టు కార్మికులతో చేయిస్తున్నారన్నారు. కార్మికుల హక్కుల రక్షణకు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు టి.అరుణ్ మాట్లాడుతూ నాలుగు సార్లు చర్చలు జరిగినా యాజమాన్యం వైఖరి వల్ల విఫలమయ్యాయన్నారు. యాజమాన్యం నిరంకుశ వైఖరి వదిలి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సుందర్ బాబు, బి.పవన్, జిల్లా నాయకులు కె.రామకృష్ణ, బి.పూర్ణిమారాజు, గంటి కృష్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో విచ్చలవిడిగా ఇసుక దందా





**పట్టణంలోని ఒక హోటల్ ని అడ్డగా చేసుకొని ఇసుక దందా.**

**ఏఎస్ఐ అండ తో నడుపుతున్న ఇసుక దందా.**

**అక్రమ ఇసుక వ్యాపారస్తులకు అడ్డగా మారిన ఓ ప్రముఖ హోటల్.**

**ఆదోని, ఆదోనిరూరల్ ( పల్లె వెలుగు ):**

అంతా ఆ హోటల్లో జరిగేది అధికారులైనా నాయకులైన యూట్యూబ్ విలేకరులైన ఆ హోటల్ కి వచ్చి సెటిల్మెంట్ చేసుకోవాల్సిందే. పట్టణంలో ఎవరికి ఇసుక కావాలన్నా వారిని సంప్రదించాలి. లేనియెడల వేరే వ్యక్తులు ఇసుక సరఫరా చేసిన వారికి మాత్రం కప్పం కట్టాల్సిందే. దీనికి ఒక స్టేషన్ ఏఎస్ఐ అన్నదండలు ఉన్నాయని పట్టణ ప్రజలు వినికిడి. దీనికి తోడు మరో కొంతమంది యూట్యూబ్ ఛానల్ విలేకరులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని, మీరు ఎవరికీ చెపుతారో చెప్పుకోండి మాకు కప్పం కట్టాల్సిందే అన్న రీతిలో జరుగుతుంది. గతంలో అధికారులు దాడులు చేపట్టిన ఫలితం లేకుండా పోయిందని ఎవరికి చెప్పాలో అర్థం కాక స్థానిక గృహ నిర్మాణ వ్యక్తులు లబోదిబోమంటున్నారని, దీనిపై ఉన్నది అధికారులు స్పందిస్తారో లేక ఎప్పటిలాగే



తుతూమంత్రంగా దాడులు చేపట్టి అక్రమార్కులకు సహకరిస్తారో వేచి చూడాలని పట్టణం ప్రజలు అంటున్నారు.

# చిత్త శుద్ధితో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రభుత్వాన్ని ఎఫ్ ఏ పి టి ఓ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్.**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఈరోజు ఆదోని యుటిఎఫ్ ఆఫీస్ లో ఎఫ్ ఏ పి టి ఓ ఆదోని ఇంచార్జి నాగరాజు అధ్యక్షతన ఎస్ ఏ పి డి ఓ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు జిల్లా ఎఫ్ ఏ పి డి ఓ సెక్రటరీ జనరల్ భాస్కర్ హాజరై మాట్లాడం జరిగింది ఈ ప్రభుత్వం వచ్చి దాదాపుగా రెండు సంవత్సరాల అయినప్పటికీ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహారం నడుపుతుందని కాబట్టి ఉపాధ్యాయ సమస్యల మీద వెంటనే దృష్టి సారించి ఆర్థిక విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిలుపునివ్వడం జరిగింది. లేనిపక్షంలో ఉపాధ్యాయులంతా ఏకమై ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించడం జరిగింది. ఇంతవరకు ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా లేదా తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఒక్కటంటే ఒక్క సమస్య కూడా పరిష్కారం నోచుకోలేదని ఎక్కడ సమస్యలు అక్కడే ఉంచి ఉపాధ్యాయులతో బోధనేతర పనులు చేయిస్తూ కాలం గడుపుతుంది కాబట్టి వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ న్యాయంగా రావాల్సినటు వంటి 30 శాతం ఐ ఆర్ ప్రకటించి 12వ పి అర్ సి చైర్మన్ ను నియమించి కార్యాచరణ ప్రకటించాలి అని డిమాండ్ చేశారు సభాదక్షులు నాగరాజు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 4 డి ఎ లు వెంటనే విడుదల చేయాలని అన్నారు యూటీఎఫ్ నాయకులు



మల్లికార్జున మాట్లాడుతూ 2022-2023వ సంవత్సరాలనుండి రావాల్సిన సరేండర్ లీవ్స్ బకాయిలు ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు అలాగే ఎస్ టి యు నాయకులు వీరచంద్ర యాదవ్ మునిసిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించి, పదోన్నత్తులు ఇవ్వాలన్నారు డి టి ఎఫ్ నాయకులు నాగరాజు మాట్లాడుతూ మాకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాయాలని చూస్తే ఏ ప్రభుత్వం కైనా బుద్ధి చెప్పి మా హక్కులు సాధించుకుందాం అని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో సునీల్, తిక్కస్వామి, సుధాకర్, లింగన్న, మల్లయ్య, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పంపిణీలో ఎ-ప్లస్ గ్రేడ్

**మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ సూర్య కూమారి**

**అమరావతి బ్యూరో : పల్లె వెలుగు మే 08 .**

రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో 96.22 శాతం, చిన్నారులకు 97.29 శాతం లక్ష్యాన్ని చేరుకుని ఎ-ప్లస్ గ్రేడ్ సాధించిందని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి ఎ సూర్యకూమారి వెల్లడించారు. కలెక్టర్ల సదస్సులో రెండవ రోజైన శుక్రవారం ఆమె మహిళాభివృద్ధి, శిశు సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించామనానరు. పాలు, గుడ్లు, బాలామృతం వంటి పోషకాహార పదార్థాలను సమయానికి సరఫరా చేయడం, నిరంతర పర్యవేక్షణ చేపట్టడం వల్ల ఐదేళ్లలోపు పిల్లల్లో ఎదుగుదల లోపం, తక్కువ బరువు సమస్యలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. 'పోషణ్ ట్రాకర్'లో వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్లకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పౌష్టికాహార కేంద్రాలుగానే కాకుండా చిన్నారులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించే ప్రీ-స్కూళ్లుగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో మంజూరైన 13,916 మరుగుదొడ్లలో ఇప్పటికే 9,209 నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. 15,521 తాగునీటి కనెక్షన్లలో 12,131 కేంద్రాల్లో పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు విద్యుత్ సదుపాయం లేని కేంద్రాలకు వెంటనే విద్యుదీకరణ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలకు స్థలాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీలకు సొంత భవనాల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని సూచించారు. ఇప్పటికే 8,809 అంగన్‌వాడీ కేంద్రాలను సమీప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోకి మార్చామని, ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి జన్మన్ పథకం కింద గిరిజన ప్రాంతాల్లో మంజూరైన 192 అంగన్‌వాడీ కేంద్రాల్లో 156 భవనాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అలాగే 365 మినీ అంగన్‌వాడీలను ప్రధాన కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రీ-స్కూల్ హాజరు శాతం 89గా ఉందని, దాన్ని 90 శాతానికి పైగా పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారిని 'పోషణ్ ట్రాకర్'లో వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్లకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం



పౌష్టికాహార కేంద్రాలుగానే కాకుండా చిన్నారులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించే ప్రీ-స్కూళ్లుగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో మంజూరైన మరుగుదొడ్లలో అంగన్‌వాడీలో చేర్పించేలా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తలు, 5,325 సహాయకుల పోస్టుల భర్తీ ప్రక్రియను మే నాటికి పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిస్థాయి విజయం సాధించిందని తెలిపారు. కౌమార దశ బాలికల్లో అవగాహన పెంచేందుకు మే ఒకటి నుంచి జూన్ 10 వరకు 'కిశోరి వికాసం' ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# ఆపరేషన్ సింధూర్ కు నేటికీ ఏడాది పూర్తి




















**ఆపరేషన్ సిందూర్ తో పిరికి పాకిస్థాన్‌పై భారత్ మెరుపు దాడి**

*పల్లె వెలుగు నంద్యాల మే 08.*

భారత సరిహద్దుల్లో ఉగ్రవాద స్థావరాలు నాశనం చేసేందుకు భారత వైమానిక దళం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైంది. 2025 మే 7వ తేదీ రాత్రి సరిగ్గా 23 నిమిషాల పాటు సాగిన ఈ సైనిక చర్యలో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది కీలక లక్ష్యాలను భారత్ ఛేదించింది. అత్యాధునిక క్షిపణులు, ఉపగ్రహ నిర్దేశిత ఆయుధాలు మరియు గస్తీ డ్రోన్‌లతో శత్రువుల వాయు రక్షణ వ్యవస్థలను జామ్ చేసి ఈ దాడులు నిర్వహించారు. ఉపగ్రహ చిత్రాలతో దృశ్యరూప సాక్ష్యాలు...ఈ దాడుల ప్రభావాన్ని ధృవీకరిస్తూ మే 10-11 తేదీల్లో మజార్, కవాస్పేస్ మరియు మిజార్‌విజన్ సంస్థలు విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలు భారత్ కచ్చితత్వాన్ని చాటిచెప్పాయి. జాకబాబాద్‌లోని షాబాజ్ ఎయిర్ బేస్ ప్రధాన ఏప్రాన్‌పై ఉన్న హ్యాంగర్ శిథిలమవ్వగా, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ భవనం దెబ్బతింది. సర్గొధా, రహీం యార్, ఖాన్ మరియు నట్ ఖాన్ విమానాశ్రయాలు ధ్వంసంతో పాటు రన్‌వేలపై భారీగా దెబ్బతిన్నాయి. పస్రూర్, చునియాన్ మరియు ఆరిఫ్‌వాలా ప్రాంతాల్లోని వాయు రక్షణ రాడార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పాకిస్థాన్ విచక్షణారహితకు ప్రతిస్పందన గట్టిగానే ఇచ్చింది...భారత్ కేవలం ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకోగా, పిరికి పాకిస్థాన్ పౌర ప్రాంతాలపై దాడులకు తెగబడింది. జమ్మూలోని శంభు ఆలయం, పూంచ్‌లోని గురుద్వారా మరియు క్రైస్తవ కాన్వెంట్లపై డ్రోన్లు, ఫిరంగులతో దాడులు చేసింది. పూంచ్, రాజౌరి, కుప్వారా, బారాముల్లా, ఉరి మరియు అఖ్‌నూర్ సరిహద్దుల్లో కాల్పులు పెరిగాయి. పూంచ్ పరిసరాల్లో జరిగిన షెల్లింగ్‌లో 11 మంది మరణించగా, అనేక ఇళ్లు, ఒక ఇస్లామిక్ పాఠశాల దెబ్బతిన్నాయి. మొత్తంగా పాకిస్థాన్ కాల్పుల వల్ల ముగ్గురు మహిళలు, ఐదుగురు పిల్లలతో సహా 16 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. అత్యాధునిక నిఘా వ్యవస్థ - సమన్వయం...జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ పర్యవేక్షణలో రా, ఎన్‌టిఆర్‌ఓ, డిఐఏ, మరియు ఐబి ల సమన్వయంతో ఈ ఆపరేషన్ సాగింది. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్‌లను ఎన్‌టిఆర్‌ఓ అడ్డగించగా, ఐబి అంతర్గత కదలికలను పర్యవేక్షించింది. ప్రధాని మోదీ, సిడిఎస్ మరియు సేవల అధిపతులకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసేలా సమీకృత ముప్పుల డాష్‌బోర్డ్ ఏర్పాటు చేశారు. మాక్సర్ వంటి వాణిజ్య ఉపగ్రహ నెట్‌వర్క్‌లను కూడా ఈ వ్యూహంలో భాగం చేశారు. స్వదేశీ ఆయుధాల ప్రదర్శన...ఈ ఆపరేషన్‌లో భారత్ తన రక్షణ రంగ స్వావలంబనను ప్రదర్శించింది. బ్రహ్మోస్ క్షిపణి, ఆకాశ్ వాయు రక్షణ వ్యవస్థలతో పాటు ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ మరియు అదానీ గ్రూప్ అభివృద్ధి చేసిన స్కైస్ట్రైకర్ డ్రోన్‌లను మొదటిసారి యుద్ధరంగంలో ఉపయోగించారు. సోలార్ ఇండస్ట్రీస్ రూపొందించిన నాగస్త్ర-1, జాన్నెట్ టెక్నాలజీస్ తయారు చేసిన జేఎం-1 కామికాజీ డ్రోన్‌లు ఉగ్రవాద శిబిరాలపై కచ్చితమైన దాడులు చేశాయి. దీనికి విరుద్ధంగా పాకిస్థాన్ తన వద్ద ఉన్న ఎఫ్-16 (-16), జెఎఫ్-17 (-17) మరియు సాబ్ 2000 ఎరియే 2000) వంటి దిగుమతి చేసుకున్న వ్యవస్థల్లో 20 శాతాన్ని కోల్పోయింది. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాకుండా, ఉపగ్రహ ఆధారిత పారదర్శకతతో కూడిన ఆధునిక యుద్ధతంత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. పాకిస్థాన్ అణు బెదిరింపులను బేఖాతరు చేస్తూ, కేవలం ఉగ్రవాద మౌలిక సదుపాయాలే లక్ష్యంగా భారత్ సాధించిన ఈ విజయం రక్షణ రంగంలో కొత్త మైలురాయిగా నిలిచింది.

# ధర్మ ప్రచారం సేవా గుణం తమ లక్ష్యం -పి. శ్రీనివాసా చార్యులు

**శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ హిందూ ధర్మ సేవ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించిన కే చంద్రమోహన్**

**శిరివెళ్ల ( పల్లె వెలుగు ) :-**

సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హిందూ ధర్మ ప్రచార సేవా చారిటబుల్ ట్రస్ట్ కేంద్రాన్ని కే చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేదమంత్రాల మధ్య రిబ్బన్ కట్ చేసి సేవా చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించారు. నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని గిరిపురం కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాసాచార్యులు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులుగా హాజరై శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హిందూ ధర్మ ప్రచార సేవా చారిటబుల్ ట్రస్ట్ యొక్క విధివిధానాలను హిందూ ధర్మ పరిరక్షణ కార్యక్రమాలను సేవా భావాలను వివరించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం విస్తరించి పూర్వపు ఆచార సాంప్రదాయాలను పక్కనపెట్టి ఆధ్యాత్మిక మరియు కుటుంబ సాంప్రదాయ విలువలు రోజురోజుకు సన్నగిల్లుతున్నాయని శ్రీనివాసచార్యులు తెలియజేశారు. విలువలు విశ్వేషనీయత హిందుధర్మ పరిరక్షణ ప్రచారసదుద్దేశం కుటుంబ సాంప్రదాయం సన్నగిల్లుతున్న తరుణంలో సమాజంలో సేవ గుణం అంకితభావం దేశభక్తి ఐక్యమత్యం సమాజంలోని



పౌరులకు పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పి శ్రీనివాసచార్యులు పేర్కొన్నారు.నేడు సమాజంలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని ఈ నేపథ్యంలో కులాలు వేరైనా మనమంతా హిందువుల మని ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హిందూ ధర్మ ప్రచార సేవా ట్రస్ట్ వృద్ధులు అభాగ్యులకు సేవలు అందిస్తూ హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పి ప్రభావతమ్మ, కోశాధికారి పి సౌజన్య, ఉపాధ్యక్షులు కే కృష్ణ ఆంజనేయులు, నంద్యాల జిల్లా అధ్యక్షులు పి మదన గోపాల్, నంద్యాల జిల్లా కార్యదర్శి బి నర్సయ్య, గౌరవ అతిథి యస్ మీనా, అనంతపురం జిల్లా అధ్యక్షులు గూగూడు గోపాల్ తదితర కమిటీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలపై నేరాల పెరుగుదలపై అసంతృప్తి

***21 జిల్లాల్లో తగ్గిన సానుకూలత***

***అమరావతి బ్యూరో : ( పల్లె వెలుగు ) :-***



రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న నేరాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంతో పోలిస్తే ప్రస్తుతం ఈ స్థాయి పెరిగినట్లు ప్రభుత్వమే తెలిపింది. రెండు రోజుల పాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన సానుకూల దృక్పథం ర్యాంకింగ్‌లో మహిళలపై జరుగుతున్న నేరాలు ర్యాంకు గతంతో పోల్చితే ఈసారి తగ్గింది. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు గతంలో నిర్వహించిన సర్వేను, మార్చి, ఏప్రిల్‌లో నిర్వహించిన సర్వేలతో పోల్చగా హోంశాఖకు ఈ అంశంలో పాయింట్లు తగ్గాయి. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో 67.8 శాతం రాగా, ప్రస్తుతం 66.9 శాతం మాత్రమే వచ్చాయి. అదే విధంగా 21 జిల్లాల్లో ఈ అసంతృప్తి పెరిగింది. కేవలం 7 జిల్లాల్లో మాత్రమే సానుకూల దృక్పథం పెరిగింది.

# వడదెబ్బ నివారణకు హోమియో మందుల పంపిణీ



**నందిగామ (ఎన్టిఆర్) : ( పల్లె వెలుగు ) :-**

నందిగామ పట్టణం గాంధీ సెంటర్‌లో గురువారం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత హోమియో మందుల పంపిణీ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రజలకు స్వయంగా హోమియో మందులను పంపిణీ చేశారు. పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు. సేవా సంస్థలు వేసవి కాలంలో ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముందుకు రావడం అభినందనీయమని, ప్రభుత్వం కూడా వడదెబ్బ నివారణ చర్యలను మరింత బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని హోమియో మందులను పొందారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, సత్య సాయి సేవా సమితి సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో కిడ్నాప్ కలకలం

***ధర్మవరం టౌన్ ( అనంతపురం జిల్లా ) :***



శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో కిడ్నాప్ కలకలం రేగింది. ఆర్‌డిఓ కార్యాలయంలో ఓ పొలం వివాదం నిమిత్తం విచారణకు వచ్చిన రైతును కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. బాధితుని కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని పోలీసులకు తెలపడంతో వారు గంట వ్యవధిలోనే నిందితులను పట్టుకున్నారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారండ శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం కమ్మవారిపల్లికి చెందిన రైతు నారాయణరెడ్డికి సంబంధించిన ఓ పొలం వివాదంలో ఉంది. 1997లో కుంద్యాల నారాయణ అనే వ్యక్తి నుంచి నారాయణరెడ్డి పొలం కొనుగోలు చేశారు. ఆ తర్వాత నారాయణ కుమారులు ఆ పొలం తమదని తనను బెదిరిస్తున్నారని నారాయణరెడ్డి చెబుతున్నారు. ఈ వివాదం ఆర్‌డిఓ కోర్టులో నడుస్తోంది. ఈ వాయిదా నిమిత్తం నారాయణరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఆర్‌డిఓ కోర్టుకు వచ్చారు. ఈ సమయంలో అప్పటికే అక్కడున్న ప్రత్యర్థులు నారాయణరెడ్డిని బలవంతంగా స్కార్పియో వాహనంలో ఎక్కించుకుని వెళ్లారు. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. 1వ పట్టణ సిఐ నాగేంద్రప్రసాద్, ఎస్ఐ ఉమాదేవి తమ సిబ్బందితో గాలించి నిందితులను గంట వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. ముసుగు నారాయణ స్వామి, రవీంద్ర నాయుడు, అరుణ్ కుమార్‌తో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# ఉపాధి' పని దినాలు తగ్గడంపై సిఎం ఆరా

**మే నెలలో 100 శాతం లివినియోగించుకోవాలన్న చంద్రబాబు**

**ముఖ ఆధారిత హాజరు యాప్ కారణమన్న అధికారులు**

**అమరావతి బ్యూరో : ( పల్లె వెలుగు ) :-**



'ఉపాధి హామీ' పథకంలో ఎప్రిల్ నెలలో రాష్ట్రానికి కేటాయించిన పని దినాలను ఆశించిన స్థాయిలో వినియోగించుకో లేకపోవడానికి కారణాలను తెలియజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ శాఖ అధికారులను ప్రశ్నించారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రెండవ రోజైన శుక్రవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. అడిగారు. ముఖ ఆధారిత హాజరు యాప్ సరిగ్గా పనిచేయని కారణంగా అధిక సంఖ్యలో పని దినాల కల్పనలో సమస్యలు ఉత్పన్నమైనట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ.. ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఏప్రిల్ మొదటి వారంలో ఈ సమస్య వల్ల 60 లక్షల పని దినాలు కల్పించకపోయామని, ఈ అంశంపై కేంద్రానికి విన్నవించి, సాంకేతిక నిపుణులను రప్పించి పరిస్థితులను చక్కదిద్దినట్లు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 50 లక్షల మంది ఈ పథకంలో పని చేస్తుంటే రాష్ట్రంలో 20 లక్షల మంది ఉన్నట్లు వెల్లడించారు. ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ.. గత నెలలో దేశంలోనే అత్యధిక పని దినాలు కల్పన రాష్ట్రంలోనే జరిగిందన్నారు. 3.42 కోట్ల పని దినాలు కల్పించినట్లు వెల్లడించారు. దేశంలోనే 39.01 శాతం పని దినాలను వినియోగించుకుని ప్రథమ స్థానంలో రాష్ట్రం నిలిచినట్లు పేర్కొన్నారు. మే నెలలో 100 శాతం వినియోగించుకుంటారా అని అధికారులను ముఖ్యమంత్రి ప్రశ్నించారు. వినియోగించుకోనున్నట్లు అధికారులు సమాధానం ఇచ్చారు. విబి గ్రామ్ జి పథకం నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం చేసిన మార్పుల వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమైనట్లు వెల్లడించారు.

# స్మార్ట్ కిచన్ పథకం రద్దు చేయాలని 27న కలెక్టరేట్ ముట్టడి



**నందిగామ : పల్లె వెలుగు మే 08 .**

స్మార్ట్ కిచన్ పథకం రద్దు చేసి ప్రస్తుతం నిర్వహిస్తున్న మధ్యాహ్న బోజన ఏజెన్సీ లను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27 న జరిగే విజయవాడ కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్ సి హెచ్ సుప్రజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న బోజన ఏజెన్సీ ల ద్వారా నాణ్యమైన, రుచికరమైన, మన్నికైన బోజనాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అక్షయ పాత్ర, స్వచ్ఛంద సంస్థల మధ్యాహ్న బోజనం అప్పగిస్తే నాణ్యమైన, రుచికరమైన బోజనం విద్యార్థులకు అందించ లేరని తెలిపారు. తెల్లవారుఝామున కరెంట్ మిషన్ల ద్వారా వండిన పాచిన అన్నం పెడితే జీర్ణం కాక విద్యార్థులు రోగాలబారిన పడే ప్రమాదం పొంచి వుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2001 లో సుప్రీం కోర్టు ఆదేశాలతో 2003 నుండి అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం మధ్యాహ్న బోజన ఏజెన్సీ ద్వారా విద్యార్థులకు రూ. 1.25 పైసల నుండి మధ్యాహ్న బోజనం అందిస్తూ ప్రస్తుతం రూ. 9.60 పైసలు, ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులకు రూ. 5.40 పైసలకు విద్యార్థులకు మధ్యాహ్న బోజనం అందిస్తుందని, తద్వారా , తద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఒక పూట నాణ్యమైన, రుచికరమైన బోజనం అందుతుందని తెలిపారు. నేడు స్వచ్ఛంద సంస్థలకు కోట్ల రూపాయల వ్యయంతో మధ్యాహ్న బోజనం పథకం అప్పగించి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన బోజనం ఇవ్వకుండా చేయటానికి కూటమి ప్రభుత్వం కుట్రపూనుతుందని విమర్శించారు. మధ్యాహ్న బోజనం ఏజెన్సీ కార్మికుల ఓట్లు తో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఏజెన్సీ కార్మికుల పొట్ట కొడితే, కార్మికులంతా ఏకమై కూటమి ప్రభుత్వం గద్దెదించటానికి పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వుంటుందని హెచ్చరించారు. తక్షణమే స్మార్ట్ కిచన్ పథకం ప్రవేశ పెట్టే ఆలోచన విరమించుకోవాలని, మధ్యాహ్న బోజనం పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న బోజనం కార్మికుల యూనియన్ నాయకులు ఆ దూరి సుశీల, తాటి తులశమ్మ, బి. పద్మ, షేక్ మస్తాన్ బీ, డి. దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు రక్త పరీక్షలతోనే తలసేమియా నివారణ సాధ్యం

**రెయిన్‌బో హాస్పిటల్స్ డాక్టర్ వీణా అక్కినేని వెల్లడి**



**విజయవాడ : పల్లె వెలుగు మే 08**

ముందస్తు రక్త పరీక్షలతోనే తలసేమియా నివారణ సాధ్యమేనని వైద్యులు సూచిస్తున్నారు. మే 8న ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతుంది. ఈ సందర్భంగా పీడియాట్రిక్ హెమటో-ఆంకాలజిస్ట్ డాక్టర్ వీణా అక్కినేని మాట్లాడుతూ.. తలసేమియా అనేది వంశపారంపర్యంగా వచ్చే ప్రమాదకర రక్త సంబంధిత వ్యాధి అని, అవగాహన లేకపోవడం వల్ల భారతదేశంలో సుమారు 5 కోట్ల మంది ఈ సమస్యతో సతమతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వంటి దక్షిణాదిలో రక్తసంబంధీకుల మధ్య వివాహాలు ఎక్కువగా జరగడం వల్ల ఈ వ్యాధి ప్రభావం వేగంగా పెరుగుతోందని ఆమె వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తలసేమియా రోగుల్లో నాలుగో వంతు భారత్‌లోనే ఉండటం గమనార్హం. దేశంలో ఏటా 10 వేల నుంచి 15 వేల మంది శిశువులు ఈ వ్యాధితో జన్మిస్తున్నారని, వీరు జీవితాంతం రక్త మార్పిడులు చేయించుకుంటూ శారీరక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డాక్టర్ వీణా తెలిపారు. తలసేమియాకు బయటకు కనిపించే ప్రత్యేక లక్షణాలు ఉండవని, కేవలం రక్త పరీక్ష ద్వారా మాత్రమే దీనిని గుర్తించగలమని ఆమె స్పష్టం చేశారు. ఒక సాధారణ పరీక్షతో గుర్తించగలిగే వ్యాధి కారణంగా ఏ బిడ్డ కూడా జీవితాంతం బాధపడకూడదన్నదే తమ ఆశయమని పేర్కొన్నారు.

# డీజిల్, పెట్రోల్ కొరత నివారించాలంటూ విజయవాడలో సిపిఎం ఆందోళన

**కొరత సృష్టించి రేట్లు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర**

**కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి**

**ట్రంప్ ఒత్తిళ్లకు మోడీ లొంగిపోయి ఆయిల్ సంక్షోభాన్ని సృష్టించారు -1బిజెపి, మోడీకి భజన చేస్తూ చంద్రబాబు, పవన్ రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు.**

**విజయవాడ : పల్లె వెలుగు మే 08 .**

కేంద్రంపై ఒత్తిడి తేవాలి, రాష్ట్రానికి అవసరమైన ఆయిల్ రప్పించాలి. కొరత తీర్చకపోతే ప్రజాగ్రహానికి పాలకులు గురికాక తప్పదు : సిహెచ్ బాబురావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజిల్ కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ . సోమవారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఎం కార్యకర్తలు, నేతలు ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఆటోలు , గూడ్స్ వాహనాలకు తాళ్లు కట్టి లాగుతూ వినూత్న నిరసన తెలిపారు. ఆటో, హమాలీ ఇతర కార్మికులు సైతం ఈ నిరసనలో పాల్గొన్నారు. పాలకుల వైఫల్యాన్ని నిరసిస్తూ బ్యానర్లు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ d. గత మూడు రోజుల నుండి డీజిల్, పెట్రోల్ కొరతతో రాష్ట్రం అతలాకుతలమవుతున్నా పాలకులలో స్పందన కరువైందన్నారు. కొరత లేదని బుకాయిస్తూ, తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి సైతం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తమ బాధ్యతను మాత్రం విస్మరిస్తున్నారని ఆరోపించారు. అధికారులే కాదు, ఆయిల్ కొరత తీవ్రంగా ఉంటే ప్రభుత్వం ఏం చేస్తోంది ? అని ప్రశ్నించారు. కేంద్రం, మోడీ.. అమెరికాకు, ట్రంప్ కు లొంగిపోయారని మండిపడ్డారు. రష్యా, ఇతర దేశాల నుండి చౌకగా ఆయిల్ కొనుగోలుకు అవకాశాలున్నా.. ట్రంప్ ఆదేశాలకు లొంగి దేశ ప్రయోజనాలను పణంగా పెట్టారని దుయ్యబట్టారు. దేశంలో డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ సమస్య తీవ్రంగా ఉన్నా, మోడీ పార్లమెంటు సభ్యుల పెంపు, రాష్ట్రాల మధ్య అసమానతలు సృష్టించే డీలిమిటేషన్ పైన, ప్రతిపక్షాలపై నిందలు మోపటం పైన దృష్టి పెట్టారు తప్ప, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలుతూ కేంద్ర పాలకులుఁ ఆయిల్, గ్యాస్ సంక్షోభాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. రిలయన్స్ తదితర ప్రైవేట్ ఆయిల్ కంపెనీలు డీజిల్ పెట్రోల్ సరఫరా నిలిపివేసినా, కేంద్రం చోద్యం చూస్తోంది తప్ప, చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. నష్టాల పేరుతో ఆయిల్ కంపెనీలు సరఫరాను తగ్గించాయని, కొరతను సృష్టిస్తున్నాయని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే ఆయిల్ రేట్లు పెంచడానికి కేంద్రం, ఆయిల్ కంపెనీలు కుట్ర పన్నాయని, కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏలో భాగస్వాములుగా ఉండి టిడిపి, జనసేన రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించాయన్నారు. ఇతర రాష్ట్రాలు కంటే అధికంగా ఏపీలో ఆయిల్ సంక్షోభం నెలకొన్నదని, మంత్రులు, సింగపూర్ పర్యటనలో, ముఖ్యమంత్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమంలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆయిల్ కొరత లేదని పాలకులు, అధికారులు బకాయిస్తూ.. కొరతను నివారించటంపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు. మూసివేసిన బంకులు, బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు పాలకులకు కనపడటం లేదా ? అని అడిగారు. రైతులు డీజిల్ కోసం ఎదురుచూస్తూ పంటలు దెబ్బతింటున్నా, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తున్నదన్నారు. బంకుల వద్ద పోలీస్ పహారా పెట్టవలసిన స్థితి ఏర్పడిందన్నారు. రవాణా వ్యవస్థ స్తంభిస్తున్నదని, ఆయిల్ లేక ఆటో కార్మికులు, మరోవైపు హమాలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సాధారణ రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, బంకుల వద్ద గంటలు తరబడి వేచి ఉండి వేసవికాలంలో సాధారణ జనం తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. మోడీకి భజన చేయడంలో నిమగ్నమైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో దృష్టి లోపించిందని ధ్వజమెత్తారు. ఇప్పటికీ గ్యాస్ కొరత తీరలేదు, బ్లాక్ లో 3 వేలు, 4 వేలకు సిలిండర్ అమ్ముతున్నారు, అనేక మంది చిరు వ్యాపారులు దెబ్బ తిన్నారు, హోటల్లు మూతపడ్డాయి, ఉపాధి దెబ్బ తిన్నదన్నారు. దీనికి డీజిల్ పెట్రోల్ కొరత తోడైంది, అటు పట్టణాలు, ఇటు గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వము, యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యాయని నిప్పులుచెరిగారు. హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలకే పాలకులు పరిమితమయ్యారని విమర్శించారు. చిన్న పని జరిగినా తమ గొప్పగా చెప్పుకునే పాలకులు, రాష్ట్రములో ఏర్పడిన ఈ కష్టాలకు బాధ్యత వహించకుండా తప్పించుకోవడం సిగ్గుచేటన్నారు. మరోవైపు పరిశ్రమలకు బల్క్ డీజిల్ రేటు పెంచడంతో బంకులపై ఒత్తిడి పెరిగిందన్నారు. ప్రైవేట్ ఆయిల్ కంపెనీలు మూత బడటంతో సమస్య మరింత తీవ్రమైందని, అయినా ప్రభుత్వం పరిస్థితులు చక్కదిద్దటంలో విఫలం అయిందని ఆరోపించారు. ఆయిల్ లేక ఆటో కార్మికులు, మరోవైపు హమాలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సాధారణ రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, బంకుల వద్ద గంటలు తరబడి వేచి ఉండి వేసవికాలంలో సాధారణ జనం తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. మోడీకి భజన చేయడంలో నిమగ్నమైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో దృష్టి లోపించిందని ధ్వజమెత్తారు. ఇప్పటికీ గ్యాస్ కొరత తీరలేదు, బ్లాక్ లో 3 వేలు, 4 వేలకు సిలిండర్ అమ్ముతున్నారు, అనేక మంది చిరు వ్యాపారులు దెబ్బ తిన్నారు, హోటల్లు మూతపడ్డాయి, ఉపాధి దెబ్బ తిన్నదన్నారు. దీనికి డీజిల్ పెట్రోల్ కొరత తోడైంది, అటు పట్టణాలు, ఇటు గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వము,



యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యాయని నిప్పులుచెరిగారు. హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలకే పాలకులు పరిమితమయ్యారని విమర్శించారు. చిన్న పని జరిగినా తమ గొప్పగా చెప్పుకునే పాలకులు, రాష్ట్రములో ఏర్పడిన ఈ ఆయిల్ లేక ఆటో కార్మికులు, మరోవైపు హమాలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సాధారణ రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని, బంకుల వద్ద గంటలు తరబడి వేచి ఉండి వేసవికాలంలో సాధారణ జనం తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. మోడీకి భజన చేయడంలో నిమగ్నమైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో దృష్టి లోపించిందని ధ్వజమెత్తారు. ఇప్పటికీ గ్యాస్ కొరత తీరలేదు, బ్లాక్ లో 3 వేలు, 4 వేలకు సిలిండర్ అమ్ముతున్నారు, అనేక మంది చిరు వ్యాపారులు దెబ్బ తిన్నారు, హోటల్లు మూతపడ్డాయి, ఉపాధి దెబ్బ తిన్నదన్నారు. దీనికి డీజిల్ పెట్రోల్ కొరత తోడైంది, అటు పట్టణాలు, ఇటు గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వము, యంత్రాంగం పూర్తిగా విఫలమయ్యాయని నిప్పులుచెరిగారు. హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలకే పాలకులు పరిమితమయ్యారని విమర్శించారు. చిన్న పని జరిగినా తమ గొప్పగా చెప్పుకునే పాలకులు, రాష్ట్రములో ఏర్పడిన ఈ రాష్ట్రవ్యాప్తంగా మద్యం సరఫరా పూర్తిస్థాయిలో జరుగుతోందని, 24 గంటలు అమ్మకాలు సాగుతున్నాయని కానీ ప్రజలకు నిత్యావసరంగా మారిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ మాత్రం లభించడం లేదు అని చెప్పారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి, అమెరికా ఒత్తిళ్లకు లొంగకుండా అవకాశం ఉన్న అన్ని దేశాల నుండి ఆయిల్ దిగుమతులు చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కొరత లేకుండాఁ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆయిల్, వంటగ్యాస్ తీసుకురావాలన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టాలి, రవాణా వాహనాలతో పాటు, రైతులకు అవసరమైన ఆయిల్ సక్రమంగా అందించాలి, కార్మికుల ఉపాధిని కాపాడాలి, వ్యవసాయాన్ని రక్షించాలని కోరారు. ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం, పాలకులు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హెచ్చరించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పెంచే కుట్రలు ఆపండి, సక్రమంగా సరఫరా చేయండి అని నినదించారు. నేడు జరిగిన ఈ నిరసన ధర్నాలో సిపిఎం నేతలు బి. రమణ రావు ,బోయి సత్యబాబు, కే దుర్గారావు, ఈవీ నారాయణ, టీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన పేదలు

**మంత్రి లోకేష్ ఇంట గెలిచి రచ్చ గెలవాలి**

**విజయవాడ : పల్లె వెలుగు మే 08**

బడా కంపెనీలకు ఎకరం 99 పైసలకే భూములు ఇచ్చే లోకేష్, కూటమి సర్కార్ పేదలకు ఇళ్ల స్థలాలు ఎందుకు ఇవ్వడు రెండేళ్లలో తన నియోజకవర్గంలో లోకేష్ ఒక్కరికైనా ఇళ్ల స్థలం ఇచ్చారా నెల రోజుల్లో స్పందించకపోతే జూన్ లో లోకేష్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తాం మంత్రి లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ d. శనివారం మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. తొలుత కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, జిల్లా నేతలు పాశం రామారావు, ఎం.రవి , ఈ.అప్పారావు, బూరుగ వెంకటేశ్వర్లు, తదితరులు ప్రసంగించారు. వందలాది మంది ప్రజలు దరఖాస్తులతో తరలివచ్చారు. ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం, లోకేష్ ఇచ్చిన హామీ అమలు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. అధికారుల నుండి స్పందన లేనందున పేదలు కార్పొరేషన్ కార్యాలయంలో బైఠాయించారు. ఎట్టకేలకు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు వచ్చి దరఖాస్తులను స్వీకరించి, తక్షణమే దరఖాస్తులను విచారించి అర్హుల జాబితా రూపొందించి, ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు పాదయాత్రలో లోకేష్ నియోజకవర్గంలో 20 వేల మందికి ఇళ్ళు నిర్మించి ఇస్తామని, కొందరికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు, తరువాత దశల్లో మిగిలిన వారందరికీ పట్టాలిస్తామని చెప్పి మొండి చేయి చూపారు. ఇళ్ళు లేని పేదలు వేలమంది దరఖాస్తులు చేసుకున్నా, కనీసం విచారణ జరపలేదు, అర్హులను గుర్తించలేదు, ఒక్కరికి ఇళ్ల స్థలం కేటాయించలేదు. బాబూరావు, నేతలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం, మంత్రి లోకేష్ ఇళ్ల స్థలాలు, పట్టాల విషయంలో పేదలను దగా చేశారని అన్నారు. విదేశీ స్వదేశీ పర్యటనలలో మునిగితేలుతున్న లోకేష్ నియోజకవర్గ ప్రజలను విస్మరించారు, లోకేష్ ఇంట గెలిచి రచ్చ గెలవాలి అని అన్నారు. బడా కార్పొరేట్లకు ఎకరం భూమి 99 పైసలు చొప్పున వందలాది ఎకరాలు కట్టబెడుతున్న లోకేష్, కూటమి ప్రభుత్వం పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఎందుకు ఇవ్వడు ? అని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు ఇస్తామని, పక్కా ఇళ్ళు నిర్మిస్తామని, పట్టాలిస్తామని తెలుపుతూ లోకేష్ వేసిన శిలాఫలకం నేడు వెక్కిరిస్తున్నదన్నారు. అమరావతిలో రెండు, మూడు



దశలలో లక్ష ఎకరాలకు పైగా సమీకరిస్తున్న సర్కార్, పేదల ఇళ్ల స్థలాలకు స్థలాలను ఎందుకు సమకూర్చదు ? అని అడిగారు. దేవాదాయ,వక్ఫ్, ప్రభుత్వ భూములను గుంటూరు జిల్లాలో సైతం పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతోంది, పేదలకు మాత్రం రిక్తహస్తాలు చూపుతోందన్నారు.గత పుష్కరాల సందర్భంలో తాడేపల్లిలో తొలగించిన వారికి కనీసం ఇప్పటికైనా పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణం, తదితర ప్రాంతాలలో తొలగించిన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు ఇవ్వాలి, గృహ నిర్మాణం చేయాలని కోరారు. నేడు జరిగిన ఈ ఆందోళనలో సిపిఎం నేతలు దుర్గారావు, కృష్ణ, చంగయ్య, రాఘవులు, వెంకటరెడ్డి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు, స్థలాలకు అర్జీల వెల్లువ

**కిక్కిరిసిన కలెక్టరేట్**
**నిరసనతో హోరెత్తిన విజయవాడ**
**ఎండను సైతం లెక్కచేయకుండా ధర్నా**

*విజయవాడ : పల్లె వెలుగు మే 08*

ఇళ్లు, ఇళ్ల స్థలాల సాధనకు సామాన్యులు దండుగా కదిలారు. ఇళ్లు, ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్ల సాధన కమిటీ, సిఐటియు, ఐద్వా, పౌర సంక్షేమ సంఘం, ప్రజాసంఘాలు విజయవాడలోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం చేపట్టిన ధర్నాకు మున్సిపల్, ఆటో, హాకర్లు, షాపు, బిల్డింగ్, అంగన్‌వాడీ, ఆశా, ముఠా, పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు హాజరై సంఘీభావం తెలిపారు. అర్హులంతా ఇళ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సమీపంలోని మ్యూజియం రోడ్డులో ఏర్పాటు చేసిన శిబిరం ఇళ్లు, స్థలాల సాధనకు వచ్చిన వారితో కిక్కిరిసిపోయింది. రంగాలు, డివిజన్ల వారీగా తమతమ బ్యానర్లతో నినాదాలు చేసుకుంటూ ధర్నాకు చేరుకున్నారు. తీవ్ర ఎండలను సైతం లెక్క చేయకుండా ఒక చంకలో చంటిబిడ్డ, చేతిలో అర్జీని చేతబట్టి మహిళలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. నగరంలోనే రెండు సెంట్ల ఇళ్ల స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించాలని, టిడ్కో ఇళ్లు లబ్దిదారులందరికీ ఉచితంగా ఇవ్వాలని, అర్హులరదరికీ జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం గృహాలు కేటాయించాలని, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని చేసిన నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. ఎండ దృష్ట్యా ప్రజా సంఘాల నేతలు జాగ్రత్తలు తీసుకున్నారు. కూలింగ్ వాటర్ క్యాన్లు ఏర్పాటు చేసి టెంట్లు వేశారు. ఇంటి సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోందని పలువురు చర్చించుకోవడం కనిపించింది. ధర్నా ప్రదేశంతోపాటు ప్రజా సమస్యల పరిష్కార వేదిక




జరిగిన కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం ఎక్కడ చూసినా ఇంటి సాధన కోసం అర్జీలను చేతపట్టుకొని వచ్చిన ప్రజలతో నిండిపోయింది. ధర్నా అనంతరం అక్కడికి చేరుకున్న డిఆర్ఓ లక్ష్మీనరసింహంకు వేలాది అర్జీలను అర్జీదారుల సమక్షంలో ఆయా ప్రజా సంఘాల నేతలు అందజేశారు. ఆకాశాన్నంటుతున్న ధరలు, పెరిగిన అద్దెలు, తగ్గిన రాబడి నేపథ్యంలో అద్దెలు చెల్లించలేక, కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలం ఇస్తామన్న హామీ ఏమైంది చంద్రబాబుడ రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తూ రాసిన నినాదాలతో ఇంటి నమూనాను తలపై పెట్టుకొని బీసెంట్ రోడ్డుకు చెందిన సూరమ్మ అనే మహిళ వేదికపై చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఇళ్లు ఇస్తామని సుదీర్ఘ కాలం నుంచి చెబుతున్నా ఒక్కరికి కూడా సెంటు జాగా కూడా ఇవ్వని ప్రభుత్వండ ప్రభుత్వ భూములను కార్పొరేట్లకు మాత్రం కారుచౌకగా ఎలా కట్టబెడుతుందో సిపిఎం, ప్రజాసంఘాల నేతలు వివరించారు. ఇది ఆరంభం మాత్రమేనని, టిడిపి కూటమి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఇదే అంశాన్ని ప్రధాన అజెండా చేస్తామని ప్రజాసంఘాల నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన వారందరికీ ఇళ్లు –ఇళ్లస్థలాలు

**ప్రభుత్వస్థలాల్లో నిర్మాణాలను క్రమబద్ధీకరించాలి**
**ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు**
**కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు**

*అమరావతి బ్యూరో : పల్లె వెలుగు మే 08*



అవసరమైన వారందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ల సమావేశం చివరిరోజైన శ్రుకవారం ఆయన సంక్షేమ, రెవెన్యూ, గృహ, వేసవి కార్యాచరణ వంటి అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరించే అంశంపై కూడా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు జరగాలన్నారు. డిసెంబర్ నాటికి మరో 2.38 లక్షల గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యమన్నారు. 3 సెంట్లు గ్రామాల్లో, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉందని, లబ్దిదారులు అంగీకరిస్తే ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వండని చెప్పారు. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆదేశించారు. మంత్రివర్గానికి పంపితే తాము ఆమోదిస్తామన్నారు. క్రమబద్ధీకరణ వల్ల విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. 2027 చివరి నాటికి రీ-సర్వే పూర్తి చేసి 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. గుంటూరులో 22ఎ భూముల సమస్యలు వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి పెండింగ్ ఉండకూడదని ఆదేశించారు. భూవివాదాల్లో అతిపెద్ద లిటిగెంట్ రెవెన్యూ విభాగమేనని చెప్పారు. 4 లక్షలకు పైగా భూవివాదాల కేసులు పెండింగులో ఉన్నాయని, ఖాళీగా ఉన్న డీఆర్‌ఓలు, ఆర్‌డిఓల స్థానాలకు త్వరలో పోస్టింగ్స్ ఇస్తామన్నారు. బుడగ జంగాలను ఎస్సీలో చేర్చే అంశంపై కేంద్రం వద్దకు బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉందన్న సిఎం దీనిపై కేంద్రంతో మాట్లాడతామని చెప్పారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడగజంగాలకు వర్తింప చేయాలని ఆదేశించారు. బిసి కులాల వెనుకబాటుతనంపై ఏర్పాటు చేసిన కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. విద్య, వైద్యం, విద్యుత్ ఖర్చుల నుంచి ప్రజలకు ఊరట కలిగించేలా చొరవ చూపాలని తెలిపారు. పావలా వడ్డీకే జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో చదువుకునేలా విద్యారుణం ఇప్పించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. 11 లక్షల మందికి పైగా కుటుంబాలను పీ4 కింద అడాప్ట్ చేసుకున్నట్లు తెలిపారు. మైనార్టీలకోసం వక్ఫ్ స్థలాల్లో ఆటోనగర్‌లు ముస్లిం జనాభా ఉన్న చోట రూరల్ ఆటోనగర్ లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామిక వాడ సిద్ధమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. జీవనోపాధి హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలని తెలిపారు.

# ఫుడ్‌కోర్టు బాధితులపై ఎమ్మెల్యే దురుసు ప్రవర్తన

*విశాఖ కలెక్టరేట్ : పల్లె వెలుగు మే 08*

ప్రజా ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజల నుంచి అందే వినతి పత్రాలను స్వీకరించడం, వాటికి పరిష్కారం చూపాల్సింది పోయి, తన నియోజవర్గం పరిధిలో నైట్ ఫుడ్ కోర్టును తిరిగి ప్రారంభించాలని కోరుతూ బాధితులు ఇవ్వచూపిన అర్జీని తీసుకోకుండా వారిపైనే విసిరి కొట్టడం, అది కూడా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి రోజున జరగడం విమర్శలకు దారి తీసింది. సంఘటన వివరాలిలా ఉన్నాయిడ ఎల్ఐసి సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం కోసం ఫుడ్ కోర్టు కార్మికులు మంగళవారం వచ్చారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు ఫుడ్ కోర్టు తిరిగి తెరిపించి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఫుడ్ కోర్ట్ బాధితులమని చెబుతుండగా ఆ మాటలను ఎమ్మెల్యే పట్టించుకోలేదు సరి కదా, వారిపై ఒక్కసారిగా ఆగ్రహం వెలిబుచ్చారు. వినతిపత్రాన్ని తిరిగి వారిపై విసిరి కొట్టారు. వారికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సుబ్బారావు, ఫుడ్ కోర్టు బాధితుల సంఘం గౌరవాధ్యక్షులు పి.వెంకట రావు తదితరులపై ఎమ్మెల్యే ఆగ్రహం వెలిబుచ్చారు. దీనిపై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సుబ్బారావు మాట్లాడుతూ, నైట్ ఫుడ్ కోర్ట్ ఎత్తివేసి ఏడు మాసాలు గడిచినప్పటికీ ఇంకా తెరవకపోవడం అన్యాయం అన్నారు. దీనిపై ఆధారపడి బతుకుతున్న సుమారు 120 కుటుంబాలు ఉపాధి లేక, ఇంటి అద్దెలు చెల్లించలేక, పిల్లలను చదివించుకోలేక, వైద్యం చేయించుకోలేక, తిండికి కూడా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. సిఐటియు జిల్లా కార్యదర్శి, తోపుడుబండ్ల సంఘం గౌరవాధ్యక్షులు పి.వెంకటరావు మాట్లాడుతూ, ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికి బతికే అవకాశం



ఇవ్వాలన్నారు. వినతిపత్రాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ తీసుకోకుండా తమ మీదకి విసరడం అన్యాయం అన్నారు. నైట్ ఫుడ్ కోర్ట్ తయారయ్యే వరకు, పాత స్థలంలో జివిఎంసి అధికారులు నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఎంపిక చేసిన 97 మంది, అర్హులైన మరో 31 మంది సర్వే చేసిన మొత్తం జాబితాను ప్రకటించాలన్నారు. నైట్ ఫుడ్‌కోర్టు కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందన్నారు. వినతిపత్రాన్ని ఎమ్మెల్యే విసిరికొట్టడంపై తాము కూటమి పెద్దలు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో దుంగ శ్రీనివాసరావు, ఎ.సింహాచలం, లక్ష్మి, పద్మ, లలిత నైట్ ఫుడ్ కోర్టు కార్మికులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం హక్కులను కాపాడుకునేందుకు పోరాటం

*ఉక్కునగరం : పల్లె వెలుగు మే 08*

భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు బహుజనులు ఇప్పటికీ పోరాటం చేయాల్సి రావడం దురదృష్టకరమని ప్రముఖ రచయిత, సామాజిక విశ్లేషకులు అరుణ గోగులమండ అన్నారు. జ్యోతిరావు పూలే, బిఆర్.అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ జయంతుల సందర్భంగా శనివారం ఉక్కునగరంలోని అంబేద్కర్ కళాక్షేత్రంలో 'భారత రాజ్యాంగం మత స్వేచ్ఛ' అంశంపై సదస్సు నిర్వహించారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుకోటి చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య వక్తగా అరుణ గోగులమండ హాజరై మాట్లాడుతూ, సనాతన ధర్మం పేరుతో బడుగు, బలహీన వర్గాలను అణచివేసిన సామాజాన్ని ప్రశ్నిస్తూ సామాజిక న్యాయం కోసం ఆ మహనీయులు చేసిన అవిశ్రాంత పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని ఆమె ఉద్ఘాటించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేస్తున్నారని, విద్యకు దూరం చేయడానికి ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని, ఉపాధి హామీ పనులకు నిధులు తగ్గిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. హక్కుల పరిరక్షణ కోసం మహనీయుల బాటలో నడిచి పోరాడితేనే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఆమె పేర్కొన్నారు. జివిఎంసి 78వ వార్డు మాజీ కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం దళిత క్రైస్తవులకు ఎస్‌సి హోదా కల్పించాలన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని సూచించారు. హిందూ సమాజంలో దళితులను దూరంగా ఉంచడం వల్లే వారు ఇతర మతాల్లోకి మారాల్సి వస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెల సుబ్బన్న, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి వైటి.దాస్, ఎపిజిఎస్ నాయకులు ఎ.కోటేశ్వరరావు, ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.తౌడన్న, కెవిపిఎస్ స్టీల్ డివిజన్ బాధ్యులు పుల్లారావు, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం



*పల్లె వెలుగు మే 08*

యంత్రాంగం పెన్షనర్ల సమస్యలు పరిష్కారమయ్యేవరకూ పోరాటం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. విశాఖపట్నం డెస్క్ : పారిశ్రామిక ప్రాంత ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంఘ సమావేశం మల్కాపురంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సిహెచ్.అమ్మారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మల్కాపురం జోన్ నాయకులు కె.నూకరాజు మాట్లాడుతూ, ఎన్ని కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవటం లేదని నిరుత్సాహపడకుండా మన కార్యక్రమాలను కొనసాగించవలసిన అవసరం ఉందన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ మాట్లాడుతూ, రాష్ట్ర మహాసభ జూన్ 30వ తేదీన నెల్లూరు జిల్లాలో నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అంతకుముందే అన్ని జిల్లాల మహాసభలు జరపాలని చెప్పారు. విశాఖ జిల్లా మహాసభ మే నెలలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వ రెన్యువల్స్ అందరూ చేయించుకునే విధంగా కృషి చేయాలని కోరారు. షిప్‌యార్డు విశ్రాంత ఉద్యోగులకు వైద్య సదుపాయం, హయ్యర్ పెన్షన్ విషయంలో షిప్‌యార్డు ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం సమర్పించామని, అవకాశం ఉన్నంతవరకు సహాయం చేస్తానని మాట ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో పెన్షనర్లు పాల్గొన్నారు. తగరపువలస : చిట్టివలస జ్యూట్ మిల్ పెన్షనర్ల సంఘం సభ్యులు సిఐటియు కార్యాలయంలో సమావేశమయ్యారు. సమస్యలపై కరపత్రం విడుదల చేశారు. పెన్షనర్ల పెన్షన్ పెంచడంతో మోడీ నిర్లక్ష్యంగా ఉన్నారని విమర్శించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com